APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 92 | ఆగస్టు 23 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## జాబ్ క్యాలెండర్‌తో యువతకు అండగా ప్రభుత్వం: మంత్రి పార్థసారథి

అమరావతి : యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి స్పష్టం చేశారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ యువతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనలో ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికయ్యే అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఆయన వివరించారు. శనివారం రాజధాని అమరావతిలో మంత్రి పార్థసారథి విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. గొడ్డలి పోటుకి, గుండె పోటుకి ఎంత తేడా ఉందో.. గత వైసీపీ ఏపీపీఎస్సీకి, నేటి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీకి అంత తేడా ఉందంటూ ఆ పార్టీ నేతలకు చురకలంటించారు. గొడ్డలి పార్టీ తలకిందులుగా తపస్సు చేసినా మెగా డీఎస్సీలో ఒక్క అక్రమాన్ని కూడా రుజువు చేయలేదని పేర్కొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు అలర్ట్.. ఈకేవైసీకి లాస్ట్ డేట్..

ఎల్పీజీ వినియోగదారులకు ఓ హెచ్చరిక. ఆగస్టు 23వ తేదీలోగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని గ్యాస్ కంపెనీలు హెచ్చరిస్తున్నాయి. అలా చేయని వారికి ప్రభుత్వం అందించే సబ్సిడీ వర్తించదని స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియను గ్యాస్ కంపెనీ యాప్(హెచ్‌పీపే, ఇండియన్ ఆయిల్ వన్, హల్లో బీపీసీఎల్)లలో సొంతంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపాయి. ఈ పద్ధతిలో చేసుకోలేని వారు డిస్ట్రిబ్యూటర్ పాయింట్‌కు వెళ్లి నమోదు చేసుకోవాలి. ఈ నెల 23లోగా ఈకేవైసీని పూర్తి చేయకపోతే ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందదని గ్యాస్ కంపెనీలు చెబుతున్నాయి. దానివల్ల మార్కెట్ ధరకే సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి రావచ్చు. కనెక్షన్ పూర్తిగా రద్దుకాకపోయినా, ఎలాంటి అంతరాయాలు లేకుండా గ్యాస్ కనెక్షన్ కొనసాగాలంటే కచ్చితంగా నమోదు చేసుకోవాలి. వినియోగదారులపై అదనపు భారం పడకుండా ఉండాలంటే ఈకేవైసీ నమోదు తప్పనిసరి. దేశవ్యాప్తంగా ఉన్న గ్యాస్ కనెక్షన్ల వివరాలను పారదర్శకంగా ఉంచేందుకు ప్రభుత్వం ఈకేవైసీని కఠినంగా అమలు చేస్తోంది. దీనిని పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ నేరుగా వినియోగదారుల ఖాతాలో జమ అవుతుంది. కాబట్టి గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# 'దక్షిణాది'ని దారితెచ్చుకున్నారా?!



పార్లమెంటు నియోజకవర్గాల విభజన విషయంలో ఆది నుంచి వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం మెత్త బడేలా చేసిందా? నియోజకవర్గాల పునర్విభజన అంశంలో తమిళనాడు, కర్ణాటకలు కొంత మేరకు స్వరం సరిచేసుకున్నాయా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. తాజాగా చెన్నైలో జరిగిన దక్షిణ ప్రాంత సదస్సు(సదరన్ జోనల్ కాన్ఫరెన్స్)లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. ఈ విషయా న్ని ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి ఎలాంటి నష్టం జరగదని పేర్కొన్నారు. నష్టం జరిగే అవకాశం ఉంటే కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోదని కూడా చెప్పారు. దీంతో తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు ఈ విషయం కొంత మేరకు మెత్తబడినట్టు తెలిసింది. దీంతో నియో జకవర్గాల పునర్విభజన అంశంలో తమిళనాడు.. ప్రస్తుతం ఉన్న పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిని ధ్యం విషయంలో తమ రాష్ట్రానికి నష్టం చేయకుండా చూడాలని కోరుతూ.. సీఎం విజయ్ కేంద్రానికి లేఖ రాశారు. అదేవిధంగా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం.. తమకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. ఇక, కేరళ, ఏపీలు పార్లమెంటు పునర్విభజనకు రెడీగా ఉన్నాయి. తెలంగాణ మాత్రం ఈ విషయంపై ఇప్పటికీ మౌనంగానే ఉ ంది. ఈ నేపథ్యంలో ఆది నుంచి పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై సందేహాలు వ్యక్తం చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలు దారిలో పడ్డాయన్న సంకేతాలు వస్తున్నాయి. ఫలితంగా పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశ పెట్టే అవకాశం ఉ ంది. వాస్తవానికి పార్లమెంటు సమావేశాలు ఇప్పటికే ముగిశాయి. ఈ నెల 13తోనే వర్షాకాల సమావేశాలు ముగిసిపోయాయి. కానీ, పార్లమెంటును ప్రోరోగ్(పూర్తిస్థాయి వాయిదా) చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేయలేదు. అంటే.. ఎప్పుడైనా మరోసారి పార్లమెంటును కొలుదీర్చే అవకాశం ఉంది. వచ్చే సమావేశాల నాటికి.. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఆమోదించుకుని.. మహిళా రిజర్వేషన్‌ను దీనికి అనుసంధానం చేయాలని కేంద్రం భావిస్తున్న దరిమిలా.. పార్లమెంటు సమావేశాలు వచ్చే వారంలో ఉండే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఢిల్లీలో మళ్లీ నిరసన సెగ

### ఈ సారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..




దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హఠావో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో పలువురు రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేయగా, కొందరు ఆర్థిక అసమానతల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుమారు 5.4 మిలియన్ల ఫాలోవర్లున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఆగస్టు 21 తేదీన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఆ పేజీ ఇదివరకే పోస్ట్ పెట్టింది. జంతర్ మంతర్‌లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ హఠావో ఆందోళన్ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల వరకు రామ్‌లీలా మైదానంలో నిర్వహించుకునేందుకు తొలుత అనుమతిచ్చారు. కానీ ఒకరోజు ముందు నిరసన వేదికను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు జంతర్ మంతర్‌లోనే శాంతియుతంగా ఆందోళన చేపడతామని నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ అగ్నిహోత్రి చెప్పారు. బిహార్ నుంచి ఆందోళనలో పాల్గొన్న ప్రత్యూష్ గౌర్ అనే వ్యక్తి రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. దీనివల్ల ఎక్కువ మార్కులు సాధించిన జనరల్ కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు నిరసనల తరువాతే ప్రజలు డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం సరికాదన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై కాకుండా మతాలు, కులాలపై శ్రద్ధ పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. శనివారం లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు. లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు - అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. ుాజువీ, బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు.

## బాబా రామ్‌దేవ్‌పై బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు




ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌పై బీజేపీ నేత, మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. స్వదేశీ నినాదంతో ప్రారంభమైన బాబా రామ్‌దేవ్‌పై ప్రచారంలోకి ఇప్పుడు కల్తీ ఉత్పత్తులు, విదేశీ వస్తువులు చేరాయని శరణ్ సింగ్ తీవ్రంగా విమర్శించాడు. గతంలో రామ్‌దేవ్ చేసిన ఉద్యమాలు సమంజసంగానే ఉన్నప్పటికీ, కాలక్రమేణా ఆయన విధానాలు మారాయని ఆరోపించాడు. రామ్‌దేవ్ గతంలో చేపట్టిన ఆందోళనలను గుర్తు చేస్తూ.. ఈసారి ఆయన ఉద్యమం చేయదలిస్తే సింధూరం, సల్వార్ ధరించి రాకుండా ఒక మగాడిలాగా నిరసన తెలిపి... నిర్ణయాత్మక పోరాటం చేయాలని శరణ్ సింగ్ సవాల్ చేశాడు. దేశంలో విరివిగా లభిస్తున్న కల్తీ నెయ్యికి బాబా రామ్‌దేవే ప్రధాన కారణమని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అంతేకాకుండా, రామ్‌దేవ్ కంపెనీ ఇప్పుడు విదేశీ లోదుస్తులను కూడా తయారు చేస్తోందని వ్యంగాస్త్రాలు సంధించారు. గత కొన్నేళ్లుగా వీరిద్దరి మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. 2022లో పతంజలి బ్రాండ్ పేరును ఉపయోగించవద్దని బ్రిజ్ భూషణ్ డిమాండ్ చేశారు. మహర్షి పతంజలి జన్మస్థలమైన గోండా అభివృద్ధికి వారు ఎలాంటి సేవ చేయలేదని ఆరోపించారు. మరోవైపు, 2023లో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్న బ్రిజ్ భూషణ్‌పై మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసినప్పుడు బాబా రామ్‌దేవ్ రెజ్లర్లకు మద్దతుగా నిలిచారు. అప్పటి నుంచి వీరి మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

# మూడో వంతు త్యాగాలేనా ?...

స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో తమకు పదవులు దక్కుతాయి అని కార్యకర్తలు నాయకులు గ్రౌండ్ లెవెల్ లో సంబర పడుతున్నారు. అదే సమయంలో ఎక్కడ ఎవరికి సీట్లు వస్తాయో అన్న బెంగ కూడా కూటమి పార్టీ కార్యకర్తలలో ఉంది. తాము ముందుగా ప్రచారం చేసుకున్నా చివరి నిముషంలో తప్పుకోవాల్సి వస్తుందేమో అన్న భయాలు కూడా ఉన్నాయి అంటున్నారు. దానికి కారణం పొత్తులు కొలిక్కి రావాల్సి ఉండడమే. ఎవరికి ఎక్కడ ఏ మోతాదుతో ఏ నిష్పత్తిలో సీట్లు ఇస్తారో తేలిపోతే మొదటి విజయం సాధించినట్లే అన్నది కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తల మాట. ఇక జనసేన అయితే తగ్గేది లేదు అని అంటోంది. ఈసారి లెక్క వేరు అని కూడా బిగ్ సౌండ్ చేస్తోంది. 2024 ఫార్ములాని మరచి పోవాల్సిందే అని కూడా అంటోంది. 2026 లో స్థానిక పోరులో లెక్కలు మారిపోతాయని కూడా బల్ల గుద్దుతోంది. దాంతోనే ఏ పార్టీకి ఎన్ని సీట్లు ఇస్తారో అన్నది మాత్రం తేలడం లేదు, నిజానికి సీట్ల సర్దుబాటు గురించి ప్రాథమికంగా సమావేశం కూడా కూటమి పార్టీల అధినేతల మధ్య జరగలేదు. కానీ ఈ మధ్యన ఒక నిష్పత్తి అయితే బయటకు వచ్చింది టీడీపీకి 80 శాతం జనసేనకు 15 శాతం బీజేపీకి అయిదు శాతం సీట్ల నిష్పత్తిలో పంపకాలు ఉంటాయన్నదే ఆ సారాంశం. దాంతో జనసేన తీవ్రంగా విభేదించింది. ఇక బీజేపీ శిబిరంలో కూడా ఎక్కువ సీట్లు కోరాలని డిమాండ్ ఉ ందని అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ఒక కొత్త ఫార్ములా తెర మీదకు వచ్చింది. అయితే ఇది సోషల్ మీడియాలో ప్రచారంగానే ఉంది. అధికారికంగా మాత్రం కాదు. కేవలం ఊహాగానాలుగనే ఈ ఫార్ములాను తెర మీదకు తెచ్చారా



అన్న చర్చ కూడా సాగుతోంది. ఈ ఫార్ములా ప్రకారం చూస్తే టీడీపీ మొత్తం సీట్లలో 65 శాతం తీసుకుంటుందని అంటున్నారు. అలాగే జనసేన కోరినట్లుగా 30 శాతం సీట్లను ఆ పార్టీకి కేటాయిస్తుంది అని అంటున్నారు. ఇక బీజేపీకి అయిదు శాతం ఇస్తారని అంటున్నారు. ఆ విధంగా చూస్తే సీట్ల సర్దుబాటులో కొత్త ఫార్ములా పొత్తులలో జనసేన ఘన విజయం సాధించినట్లే అని అంటున్నారు. బీజేపీ మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు అని అంటున్నారు. అయితే ఈ ఫార్ములా సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్నా సాధ్యమయ్యే పనేనా అన్నది కూడా చర్చగా ఉంది. ఎందుకంటే తమ్ముళు ్ళ ఏకంగా తమకు దక్కే సీట్లలో 35 శాతాన్ని కోల్పోవాల్సి ఉంటుంది. అంటే మూడవ వంతు అన్న మాట. ప్రతీ మూడు సీట్లలో ఒకటి టీడీపీకి దక్కదు అంటే అతి పెద్ద పార్టీ బూత్ లెవెల్ దాకా విస్తరించి ఉన్న పార్టీ సంస్థాగతంగా బలంగా ఉన్న టీడీపీలో తమ్ముళ్ళు ఊరుకుంటారా అన్నదే ప్రశ్నగా ఉండబోతోంది. అంతే కాదు వారు త్యాగానికి సిద్ధపడతారా అన్నది కూడా కీలకమైన ప్రశ్న. టీడీపీకి అందరి కంటే బలమైన నేతలు ఉన్నారు. ఆ పార్టీకి అన్ని సామాజిక వర్గాలలో పట్టున్న నేతలు ఉన్నారు. 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు అంటే టీడీపీకి ఎక్కువ మంది అభ్యర్థులు కూడా ఈజీగా దొరుకుతారు అని అంటున్నారు. గడచిన రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల మీద కోటి ఆశలు పెట్టుకున్న టీడీపీ తమ్ముళ్ళు మూడవ వంతు సీట్ల కోతకు అంగీకరిస్తారా అన్నదే చూడాలి. ఏది ఏమైనా సీట్ల సర్దుబాటు అన్నది పీటముడిగా కూటమికి పడబోతోంది అని అంటున్నారు.

## యోగి, అఖిలేష్ సహా 52 మందికి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..




ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల భద్రతను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో సహా మొత్తం 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగానే ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందుకున్న వారిలో యోగి ఆదిత్యనాథ్, అఖిలేష్ యాదవ్, మాయావతితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నారు. మొత్తం 11 మంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. భద్రతా అవసరాల సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను రెండు దశల్లో అందించినట్లు తెలుస్తోంది. మొదటి దశలో 8 మంది నేతలకు, రెండో దశలో మరో 44 మందికి జాకెట్లు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి కాగా, ఈ ఒక్కో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ విలువ రూ.10 లక్షలని సమాచారం 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో భారీ బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు వంటి కార్యక్రమాల్లో ప్రముఖ నేతలు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుసుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకుల భద్రతపై యూపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అయితే 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇవ్వడానికి ఏదైనా నిర్దిష్ట దాడి ముప్పు లేదా ప్రత్యేక నిఘా సమాచారం కారణమా అన్నది అధికారికంగా వెల్లడించలేదు.

## అనకాపల్లికి గోదావరి నీళ్లు..

### సీఎం చంద్రబాబు

అనకాపల్లి జిల్లా, : జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి అంటే బెల్లం ఒక్కటే కాదని.. ఇండస్ట్రియల్ ఏరియా అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలోనే అనకాపల్లి జిల్లా నం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనకాపల్లికి నీళ్లు తెచ్చే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని.. జిల్లాలో ప్రతి చెరువు, రిజర్వాయర్లను నింపుతామని వెల్లడించారు. సెప్టెంబర్ తొలి వారంలోనే అనకాపల్లికి నీళ్లు తెచ్చి చూపిస్తామని పేర్కొన్నారు. 'మేం చేస్తున్న పనులను అభినందిస్తే అదే పెద్ద కిక్' అని చెప్పుకొచ్చారు. మంచిపనులు చేస్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం మండిపడ్డారు. విమర్శలు చేసేవారికి డేటా సెంటర్ అంటే తెలియదని విమర్శించారు. ఇప్పటి వరకు డేటా సెంటర్ ప్రారంభం కాలేదని, తాగడానికి నీళ్లు లేవంటూ దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. డేటా సెంటర్లతో ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ అమరావతికి వస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచేూఆ టెక్నాలజీ నేర్పాలని సూచించారు. నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని జయించవచ్చారు. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదని.. పర్యావరణ పరిరక్షణ కూడా అభివృద్ధిలో భాగమే అని చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారుకావాలని సూచించారు. ఆడబిడ్డల కోసం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను 4 నెలలకోసారి జమ చేస్తామన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు పెట్టుకుంటే గ్యాస్‌తో కూడా అంత పని ఉండదని అన్నారు. గొడ్డలి పార్టీ అరాచకాన్ని నమ్ముకుందని.. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. చాలాచోట్ల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వైసీపీ తప్పులను సరిదిద్దడానికి మూడేళు పట్టిందన్నారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఊజలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు నిజాయితీగా ఉంటే తప్పుడు రాజకీయాలు చేసేవాళ్లు భయపడతారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## పాకిస్థాన్ ఆగ్రహంపై భారత్ స్పందన..




జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో ఒక ముఖ్యమైన భాగంగా అమెరికా రాయబారి సెర్గియో గోర్ అభివర్ణించడంపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై ఇస్లామాబాద్‌లోని అమెరికా దౌత్యవేత్తను పిలిపించి పాకిస్థాన్ అధికారికంగా నిరసన తెలిపింది. పాకిస్థాన్ చర్యపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది పాకిస్థాన్ అసహనం వ్యక్తం చేయడంపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ రెండూ భారతదేశంలో అంతర్భాగాలని, విడదీయరాని ప్రాంతాలు అని స్పష్టం చేశారు. 'అవి అలాగే ఉన్నాయి, అలాగే ఉంటాయి' అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ అసహనంపై మరింత వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదని జైస్వాల్ అన్నారు. 'పాకిస్థాన్ అసహనంపై వ్యాఖ్యానించాల్సిన అవసరం నాకు కనిపించడం లేదు' అని ఆయన స్పష్టం చేశారు ఇటీవల జమ్మూకశ్మీర్ పర్యటన సందర్భంగా సెర్గియో గోర్ పాక్ వాదనకు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు జమ్మూ,కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో ఒక ముఖ్యమైన భాగంగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్‌ను భారతదేశంలోని ముఖ్యమైన ప్రాంతంగా పేర్కొనడం పాకిస్థాన్‌కు అసంతృప్తిని కలిగించింది. అందుకే అమెరికా దౌత్య ప్రతినిధిని పిలిపించి నిరసన తెలిపింది.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి




హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మాదాపూర్ సర్కిల్ పరిధి గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో శనివారం) ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. కేవలం 50 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ప్రమాదంపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. భవనం కుప్పకూలిందనే సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలికి చేరుకున్నామని తెలిపారు. విక్టిమ్ లోకేషన్స్ సిస్టం ద్వారా శిథిలాల కింద రెండు మృతదేహాలు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆ మృతదేహాలను వెలికి తీసి పోలీసులకు అప్పగించామని చెప్పారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా ఉ న్నారా..? అని తనిఖీలు చేస్తున్నామని అన్నారు. లభ్యమైన రెండు మృతదేహాల్లో.. ఒక మృతదేహం వద్ద కేబుల్స్ లభించాయని.. దీన్ని ఆధారంగా అతను ఎలక్ట్రీషన్‌గా భావిస్తున్నామన్నారు. మరో వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఉదయం భవనంలో పనిచేయడానికి ఇద్దరు వచ్చినట్లుగా స్థానికులు చెప్పారని సుధాకర్ రావు పేర్కొన్నారు.

# రంపయర్రంపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన షేక్ మగ్దూం రఫీ



గోకవరం ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మగ్దూం రఫీ ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీటి సమస్యను గుర్తించి పరిష్కరించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి మంచినీటి కుళాయిలు ఓపెన్ చేయటం జరిగింది. కార్యక్రమం లొ సత్యం వెంకటేశ్వరరావు(పెద్దబ్బులు)నారా ప్రసాద్,బాదంపూడి ప్రకాష్ ప్రధానోపాధ్యాయులు ఎ. అబ్బులు, ఉపాధ్యాయులు మెదలయిన వారు పాల్గొన్నారు ఈ సందర్బంగా షేక్ మగ్దూం రఫీని గ్రామ పెద్దలు అభినందించారు

# మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు



గోకవరం ఆగస్టు 22 జిఎస్బి వార్త : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోకవరం మండలం రంప ఎర్రం పాలెం మాజీ సర్పంచ్ దంగేటి సత్యానందం కుటుంబ సభ్యులను శనివారం ఉదయం గోకవరం మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు తొట్టమల్లేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్, ఉంగరాల ఆది విష్ణు, తదితరులు మృతు రాలి కుమారులైన దంగేటి బాబ్జి, దంగేటి కుమార్ లను పరామర్శించి ఓదార్చారు. రంప ఎర్రం పాలెం మొట్టమొదటి మహిళా సర్పంచిగా విజయం సాధించి గ్రామాభివృద్ధికి బాటలు వేసిన సత్యానందం వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని, గుర్తు చేసుకున్నారు

# ప్రాంత ప్రయోజనాలు మరచి మాట్లడటం తగదు

## ఏ ఎమ్ సి వైస్ ఛైర్మన్ కోనాల వెంకటరెడ్డి



అనపర్తి ఆగస్టు 22 (జి ఎస్ బి వార్త ) : ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తాజాగా అసెంబ్లీలో ఎల్ ని నో గురించి మాట్లాడితే దానికి రంగంపేట చెరువులను తవ్వేసారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడడం చోద్యంగా ఉందని, ప్రాంత ప్రయోజనాలను మరిచి మాట్లాడడం మాజీ ఎమ్మెల్యేకు తగదని అనపర్తి ఏఎంసి వైస్ చైర్మన్ కోనాల వెంకటరెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బోడిగుండుకి మోకాలికి ముడిపెడుతూ మాజీ ఎమ్మెల్యే మాట్లాడే మాటలు, సమయం సందర్భం లేకుండా చేసే ఆరోపణలు జగన్మోహనరెడ్డి చేసే కామెడీని మించిపోయి ఉంటున్నాయని ఎద్దేవా చేశారు. ఎల్ నినో గురించి అసెంబ్లీలో ఎ మ్మెల్యే నల్లమిల్లి మాట్లాడిన విషయం రాష్ట్రం మొత్తానికి సంబంధించినది. ఒక శాసనసభ్యుడిగా ప్రభుత్వాన్ని అలెర్ట్ చేయవలసిన భాధ్యత ఆయనపై ఉంది అని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అసెంబ్లీకి దుమ్మా కొడుతుంటే అధికార పార్టీ సభ్యులే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారని,అందులో భాగంగానే ఎమ్మెల్యే నల్లమిల్లి ఎల్ నినో సమస్యను అసెంబ్లీ ముందు ఉంచారని తెలిపారు. అసెంబ్లీ ప్రతీ సెషన్ లోనూ ఐదారు ఇష్యూల గురించి మాట్లాడుతున్నారు. అందులో స్టేట్ లెవెల్ ఇష్యూలు, జిల్లా స్థాయి సమస్యలు, నియోజకవర్గం ఇష్యూలు కూడా ఉంటున్నాయి. ధవళేశ్వరం ఆనకట్ట గురించి మాట్లాడారు. గోదావరి డెల్టా ఆధునీకరణ గురించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు జిల్లా పరిధి నిబంధన గురించి మాట్లాడారు. బసివిరెడ్డి గొప్పతనం గురించి మాట్లాడారు. పురోహితుల కష్టాల గురించి మాట్లాడారు. ఎరువుల సరఫరాలో ఇబ్బంది గురించి మాట్లాడారని వెంకటరెడ్డి వివరించారు.

# ఇందుకూరు కేంద్రంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,కళాశాల ఏర్పాటు చేయాలి

## అఖిలపక్షం నాయకులు డిమాండ్.




దేవీపట్నం,ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : దేవీపట్నం మండల కేంద్రంలో ఉన్న ఇందుకూరు గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల తక్షణమే నిర్మించి ప్రారంభించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శరభవరం,దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ...దేవీపట్నం మండలంలో ఉన్న విద్యార్థులు సెంట్రల్ సిలబస్ చదువులు చదువుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.చాలా మంది విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ చదువుల గురించి పూర్తిగా అవగాహన లేకపోవడంతో ఏకలవ్య,నవోదయ,సైనిక్ స్కూల్,కస్తూరిబాయి మొదలైన సెంట్రల్ సిలబస్ పాఠశాలలు,కళాశాలలో చదువులకు దేవీపట్నం మండల పరిధిలో ఉన్న విద్యార్థులు దూరమవుతున్నారన్నారు.కావున సంబంధిత జిల్లాస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి దేవీపట్నం మండల కేంద్రంగా ఉన్న ఇందుకూరు గ్రామంలో ఏకలవ్య పాఠశాల,కళాశాలను మరియు నవోదయ పాఠశాల,కళాశాలను నిర్మించి ప్రారంభించి విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ విద్య బోధన అందించాలని విజ్ఞప్తి చేశారు.దేవీపట్నం మండల ఎస్.టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ సోదే వెంకన్న దొర మాట్లాడుతూ... దేవీపట్నం మండల పరిధిలో ఉన్న విద్యార్థులు ఆధునిక ప్రపంచంతో పోటీ పడాలంటే తార్కిక జ్ఞానం,శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం ఉందన్నారు.కావున సంబంధిత రాష్ట్ర,జిల్లా అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి అభివృద్ధికి దూరంగా ఉన్న దేవీపట్నం మండలంలోనే పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మించారన్నారు.కావున పోలవరం జాతీయ ప్రాజెక్టు ముంపు గురై నిర్వాసితులు నివాసం ఉండే ప్రాంతంలోనే ఏకలవ్య,నవోదయ సెంట్రల్ సిలబస్ కలిగిన పాఠశాలలు,కళాశాలలు తక్షణమే ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిర్తివాడ వీరారెడ్డి,భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రసార కార్యదర్శి చవలం విద్యాసాగర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# 6, 7వ డివిజన్లో కమిషనర్ పర్యటన -- సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : నగరంలోని 6, 7వ డివిజన్లో ల పరిధిలో శానిటేషన్ సిబ్బందితో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ పర్యటించి, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, పార్కులు, జిమ్, వీధి దీపాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.నూతనంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించిన కమిషనర్.. వాటర్ వర్క్స్ డీఈతో కలిసి ఇంటింటికీ నీటి నమూనాలను పరీక్షించారు. నీటిలో క్లోరినేషన్ సక్రమంగా ఉందని గుర్తించారు. ఎక్కడైనా తాగునీటి సరఫరా లైన్‌లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.యువత కోసం ఏర్పాటు చేసిన జిమ్ వద్ద తాగునీటి ట్యాప్ ఏర్పాటు చేయాలని స్థానిక యువత కోరగా, సోమవారం నాటికి పనులు పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ డీఈని ఆదేశించారు.ప్రధాన డ్రైన్లతో పాటు చిన్న డ్రైన్లను పరిశీలించిన కమిషనర్.. డ్రైన్లలో చెత్త, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో గ్రిల్స్ ఏర్పాటు చేసి వ్యర్థాలు డ్రైన్లలోకి చేరకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రోడ్ల పక్కన పెరిగిన పొదలు, ఎండిపోయిన మొక్కలు, వ్యర్థాలను తొలగించేందుకు హార్టికల్చర్ విభాగం ద్వారా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు..అనధికార ఫ్లెక్సీల ఏర్పాటుపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించేందుకు సంబంధిత సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. తమ పరిధిలో అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు కాకుండా ప్రతిరోజూ పర్యవేక్షించి, కనిపించిన వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అంబేద్కర్ విగ్రహం పరిసరాల్లో కేబుల్ సంస్థకు చెందిన వైర్లు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న విషయాన్ని గుర్తించి వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కమిషనర్ కోరారు. సమస్యలను సీరియస్‌గా పరిగణించి పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ సిద్ధంగా ఉందన్నారు. పుర మిత్ర యాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పాటు సంబంధిత సచివాలయంలో కూడా సమస్యలనుతెలియజేయవచ్చని సూచించారు.ప్రజలు అధికారులకు సహకరిస్తూ సమస్యలను తెలియజేస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీ ఈ లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఏఈలు అర్జున్ ,రత్నమాల, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కాకినాడకు ప్రజా భాగస్వామ్యం కీలకం

## రూ.1.50 కోట్ల శానిటేషన్ పరికరాలు ప్రారంభం



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : ప్రజల భాగస్వామ్యంతోనే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దగలమని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆనంద్ భారతి మైదానంలో 'క్లీన్ సిటీస్--గ్రీన్ కమ్యూనిటీస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎం. హరేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత వేగవంతం చేసేందుకు సుమారు రూ. 1.50 కోట్ల విలువైన ఆధునిక శానిటేషన్ పరికరాలు, టిప్పర్ వాహనాలను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు వీటిని సమకూర్చామని, భవిష్యత్తులో మరిన్ని టిప్పర్లు, ఫాగింగ్ మిషన్లు, స్ప్రేయర్లు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం కేవలం ప్రభుత్వ యంత్రాంగం పనే కాదని, ప్రతి పౌరుడూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఇళ్ల నుంచి వెలువడే చెత్తను రోడ్లు, డ్రైన్లలో వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికే అందించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించాలని సూచించారు. నగరంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో 'స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ' చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, ఈఈ ఆదినారాయణ, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసరావు, సిటీ ప్రాజెక్ట్ మేనేజర్ డి.రాజు, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

## కాకినాడ వైద్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని కాకినాడలోని ప్రముఖ వైద్యులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అహోబిల ఆసుపత్రిలో కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించిన అనంతరం, శ్రీరామ్ నగర్ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాల నిమిత్తం వాటర్ ప్యూరిఫైయర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ ప్రవీణ్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అనేది కేవలం ఒక పేరు కాదు, అదొక మహా శిఖరం. స్వయంకృషి, కఠోర శ్రమ, దృఢ సంకల్పంతో అసాధ్యాలను సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన. మధ్యతరగతి కానిస్టేబుల్ కుమారుడిగా ప్రస్థానం మొదలుపెట్టి మహాశక్తిగా ఎదిగినా, ఒదిగి ఉండే తత్వం ఆయన సొంతం" అని కొనియాడారు. అనంతరం డాక్టర్ చిట్ల కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 'చిరంజీవి యూత్ ఫోర్స్'తో కలిసి వైద్యులంతా 'చిరు ధార' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. చిరంజీవి సేవా స్ఫూర్తితోనే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యామని, ఆయన క్రమశిక్షణ, నిరాడంబరత, సహాయ గుణం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. డాక్టర్ అడ్డాల డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ, కొణిదెల శివశంకర వరప్రసాద్ తన అద్భుత ప్రతిభతో మెగాస్టార్‌గా, పద్మభూషణ్‌గా ఎదిగి ప్రజల గుండెల్లో 'చిరంజీవి'గా నిలిచారని ప్రశంసించారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంకుల ద్వారా లక్షలాది మందికి ప్రాణదానం, నేత్రదానం చేయడమే కాకుండా, కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలు కాపాడిన ఘనతఆయనకేదక్కుతుందన్నారు.?ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రాజ్ కుమార్, డా. ఆదిత్య, డా. శ్రీమన్నారాయణ, డా. ప్రవీణ్ నాథ్, డా. మూర్తి, డా. సుష్మ, డా. సుధ, డా. అనూషలతో పాటు రవితేజ, వెలగా వెంకటేష్, గరగ రామ్, అల్లవెల్లిరాణా,పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహణ



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని గంగనాపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి సమక్షంలో ముమ్మిడి కృష్ణతో పాటు సుమారు 100 మంది కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ నేతలు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరికల అనంతరం గంగనాపల్లి గ్రామంలో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలను పలకరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం', సామాజిక భద్రతా పెన్షన్లతో పాటు మహిళలు, రైతులు, విద్యార్థుల సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై గ్రామస్తుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తూ, ప్రతి సమస్యనూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్సీ కుర్రి పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, గంగనాపల్లి గ్రామ టీడీపీ కమిటీ అధ్యక్షులు బండారు త్రివేణులతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ఓటర్లు సంసిద్ధంగా ఉండాలి

## మీ ఓటుతోనే గ్రామాభివృద్ధి సాధ్యం - కొవ్వూరి శ్రీనివాసరెడ్డి



గోకవరం ఆగస్టు 22జి స్ బి వార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్లు సంసిద్ధంగా ఉండాలని తమ ఓటును ఆచితూచి వినియోగించుకోవాలని కొవ్వూరి శ్రీనివాసరెడ్డి సూచించారు. గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరాలంటే సమర్థవంతమైన స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో తాను సర్పంచ్‌గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా జీరో బడ్జెట్‌తో ప్రజల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థిస్తానని పేర్కొన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా తమకు నచ్చిన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఓటు విలువపై ప్రజలకు అవగాహన కల్పించేలా చేసిన సూచనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల అనంతరం జరగనున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు చైతన్యంతో పాల్గొని తమ గ్రామ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు........

# పండగ వేళల్లో జీవనోపాధి కల్పించాలి...

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాణాసంచా తయారీదారులు డిమాండ్



పెద్దాపురం, ఆగస్టు 22, జి ఎస్ బి వార్త : గత ఆరు నెలలుగా జీవనోపాధిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు వచ్చేవి హిందూ పండగల రోజులు అయినందున బాణాసంచా తయారీకి అధికారులు లైసెన్సులు అందించి జీవనోపాధి కల్పించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాణాసంచా తయారీ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దాపురం పట్టణంలో శనివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు నామన దుర్గాప్రసాద్, రాజమండ్రి జిల్లా ఉపాధ్యక్షులు బాబు బేగ్, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వినకోటి శ్రీనివాసు లు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 60 మంది బాణాసంచా తయారీ లైసెన్స్ దారులు ఉన్నట్టు తెలిపారు. కుటీర పరిశ్రమలు గా నడుపుకుంటున్న బాణాసంచా తయారీ కేంద్రాలపై ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఆధారపడి 1500 మంది జీవిస్తున్నట్టు వారు వివరించారు. అయితే ఈ ఏడాది మార్చి నెల నుంచి తమ కుటీర పరిశ్రమల నిర్వహణ నిలిచిపోయిందన్నారు. దానితో బాణాసంచా తయారీ పై ఆధారపడిన కుటుంబాలన్నీ రోడ్డున పడి జీవనం కొనసాగించడం కష్టమవుతుందన్నారు. తమిళ్ ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ ను, ప్రజాప్రతినిధులను, పలు శాఖల ఉన్నతాధికారులను కలిసిన తమకు లైసెన్సులు అందించకుండా ఉన్నందున తమ కుటుంబాలన్నీ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శివ కాశీలో మాదిరిగా వాన సంచా తయారీకి ఏపీఐఐసీ స్థలాల్లో ఒకే చోట స్థలాల కేటాయింపుకు ప్రభుత్వం ఆలోచిస్తుండగా అది తమకు అనువైన నిర్ణయం కాదన్నారు. పెద్ద పరిశ్రమలకు మాత్రమే అలాంటి ప్రణాళికలు ఉపయోగపడతాయన్నారు. మా వంటి కుటీర పరిశ్రమలకు వ్యక్తిగతంగా స్థలాలు అవసరం ఉంటుందన్నారు. కాగా రానున్నవన్నీ హిందూ సాంప్రదాయ పండుగలు అయినందున బాణాసంచా తయారీకి ప్రభుత్వ లైసెన్సులు ఇప్పించి తమకు జీవనోపాధిని కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇంకా స్టీరింగ్ కమిటీ సభ్యులు జ్యోతుల శ్రీనివాస్, కార్యదర్శి కింతాడ దుర్గారావు, కోశాధికారి గుంటముక్కల శ్రీనివాస్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదే

## ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ శర్మ

సామర్లకోట, ఆగస్టు 22, జి ఎస్ బి వార్త : విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని పెద్దాపురం ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ శర్మ అన్నారు. శనివారం సామర్లకోట మండలం వేట్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సోషల్, మాథ్స్ సబ్జెక్టులకు సంబంధించిన సామర్లకోట, పెద్దాపురం ఉపాధ్యాయులకు నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్స్ డైరెక్టర్ పి అనురాధ అధ్యక్షత వహించగా, పెద్దాపురం ఉప విద్య శాఖ అధికారి ప్రభాకర్ శర్మ, సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి పి పుల్లయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర శర్మ మాట్లాడుతూ మనమంతా ఈ సమాజానికి మార్గదర్శకం అని, ప్రతి కాంప్లెక్స్ సమావేశంలో ఒక కొత్త ఆలోచన తేవడానికి, మెరుగైన బోధన శైలిని అమలు చేయడానికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను వెలికి తీయడానికి, బోధన పద్ధతులు మెరుగుపరచుకోవడానికి, విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు .మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతినెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నాలుగో శనివారం షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నిర్వహించుకోవాలని, బోధనలో ఏర్పడుతున్న సందేహాలు నివృత్తి చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించడం తో పాటు బోధన పద్ధతులు మెరుగుపరచుకోవడానికి, అనుభవాల భాగస్వామి, కొత్త విద్యాసంస్కరణ అమలు, ప్రణాళికలపై అవగాహనపై శిక్షణ జరుగుతుందన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి స్కూల్ కాంప్లెక్స్ వేదికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సమావేశంలో కోర్సు డైరెక్టర్ పి అనురాధ, వేట్లపాలెం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ వీర్రాజు, సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు వై గురు ప్రకాశ్, శివ ప్రసాద్, కే శాంతి ప్రియ, మేడపాడు రిసోర్స్ పర్సన్ కే ఉమామహేశ్వరరావు, సామర్లకోట మండలం, అర్బన్, పెద్దాపురం మండలం, అర్బన్ ప్రాంతాలకు చెందిన సోషల్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మరిడమ్మ ఆలయంలో "చాగంటి కుటుంబం" ప్రత్యేక పూజలు



పెద్దాపురం, ఆగస్టు 22, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ "చాగంటి కోటేశ్వరరావు" కుటుంబం శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి ఏడాది నూతనంగా అమలు చేస్తున్న అమ్మవారికి దోసెడు పసుపుకొమ్ములు కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రవచనకర్త కోటేశ్వర రావు కుటుంబంతో విచ్చేసి అమ్మవారి కలశాలలో దోసెడు పసుపు కొమ్ములను సమర్పించారు. ఈ సందర్భంగా కుటుంబం మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో చాగంటి కుటుంబానికి పండిత ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఆలయ అధికారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం మెగాస్టార్ : తుమ్మల బాబు



పెద్దాపురం, ఆగస్టు 22, జి ఎస్ బి వార్త : సేవకు ప్రతిరూపం, కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య నటుడు, పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. శనివారం పెద్దాపురం పట్టణంలోని దర్గా సెంటర్‌లో ఉన్న "మన ఇల్లు" వృద్ధాశ్రమం వద్ద మెగాస్టార్ చిరంజీవి 72వ జన్మదిన వేడుకలను పెద్దాపురం పట్టణ మెగా ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల రామస్వామి బాబు వృద్ధులకు స్వయంగా ఉచితంగా భోజనం వడ్డించారు. అనంతరం కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. పెద్దాపురం పట్టణ మెగా ఫ్యామిలీ అసోసియేషన్ అధ్యక్షులు కటారి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకోవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా వేలాది మందికి సేవలు అందించారని, ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆక్సిజన్ బ్యాంకుల ఏర్పాటుతో ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు కృషి చేశారని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా చిరంజీవి సమాజానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. చిరంజీవి చేసిన సేవా కార్యక్రమాలు పేద, మధ్యతరగతి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని రామస్వామి బాబు పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అసోసియేషన్ సభ్యులు, చిరంజీవి అభిమానులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభుని దర్శనానికి భారీగా భక్తులు

## రూ. 2.11 లక్షలు ఆదాయం



పెద్దాపురం, ఆగస్టు 22, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో శృంగార వల్లభ స్వామి దర్శనాలకు శనివారం భక్తులు పోటెత్తారు. ఈవో వడ్డీ శ్రీనివాసరావు, చైర్మన్ మొయిళ్ళ సంధ్యా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దూర ప్రాంతాలనుంచి సైతం వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా శనివారం ఒక్కరోజే రికార్డ్ స్థాయిలో రెండు లక్షల 11 వేల 270 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. స్వామి దర్శనాలకు వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదాన్ని, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన తొలి తిరుపతిలో శృంగార వల్లభ స్వామి దర్శనం సర్వ శుభకరమని అర్చకులు నారాయణచార్యులు తెలిపారు. దూర ప్రాంతాల నుండి స్వామి దర్శనాలకు వస్తున్న భక్తులకు షడ్రుచుల భోజన ప్రసాదాన్ని అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సంపత్ విజయ్ గణపతి ఆలయంలో ఘనంగా రాట ముహూర్తం ..

## పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.41 కోట్లు : డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలోని శ్రీ సంపత్ విజయ్ గణపతి ఆలయంలో రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అధికారులు ఘనంగా రాట ముహూర్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఏటా సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేస్తామని, తొమ్మిది రోజుల పూజల అనంతరం శాస్త్రోక్తంగా నిమజ్జనం జరుపుతామని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాబోయే గోదావరి పుష్కరాల (2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు) కోసం రూ. 41 కోట్లతో ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతిపాదించిన మొత్తం 1,800 పనులలో ఇప్పటికే 700 పనులు పూర్తయ్యాయి. పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేయనున్నారు. ప్రధాన ఘాట్లకు ఇరువైపులా నూతన ఘాట్ల నిర్మాణం చేపట్టనున్నారు. నదిలోకి దిగలేని భక్తుల కోసం ఘాట్ల మెట్లపైనే జల్లు స్నానాల (షవర్ల) సౌకర్యం కల్పిస్తారు. పిండ ప్రదానాలు చేసే వారి కోసం ప్రత్యేక షెడ్లు, మెరుగైన పారిశుద్ధ్యం, సుందరీకరణ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను తాత్కాలికంగా తొలగించి, అనంతరం శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ వేడుకలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.ఎల్.వి. రమేష్ బాబు, ఈఈ దుర్గేష్, డీఈవో వెంకటేశ్వరరావు, మాజీ డీఈవో నాగేశ్వరరావు, ఈవోలు వి.వి. శ్రీనివాసరావు, వి.వి. చౌదరి, నీలకంఠం, వేణుగోపాలం, పూజారులు పూజా జోగయ్య శాస్త్రి, వెంకటేష్ శర్మ, ప్రసాద్ , నల్ల నాగ వెంకట రమ, లలిత తదితర సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# త్వరలో కాకినాడ జీజీహెచ్‌లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు..

## రూ. 36.6 కోట్లతో రేడియోథెరపీ లీనాక్ యంత్రం.. - ఏడు జిల్లాల పరిధిలో క్యాన్సర్ రోగులకు ఉపయుక్తం..

## త్వరలో అందుబాటులోకి రానున్న రూ. 3.5 కోట్ల మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం..



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం రూ. 36.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలేటర్ యంత్రం మంజూరైందని సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, జిజిహెచ్ అంకాలజీ(కేన్సర్)విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసన్ తెలిపారు.శనివారం జిజిహెచ్ కేన్సర్ విభాగ ఓపిలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ, నిరంతర సంప్రదింపులతో ఓఎన్‌జీసీ సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి ఇందుకు అవసరమైన నిధులు అందిస్తోందని అన్నారు. దీంతోపాటు సీటీ సిమ్యులేటర్, హెచ్‌డీఆర్ బ్రాకీథెరపీ యంత్రం, డోసిమెట్రీ తదితర వ్యవస్థలకు సంబంధించిన పరికరాలను అందించాలని ఓఎన్జీసీ అధికారులు ప్రతిపాదించారన్నారు.అలాగే క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం కూడా త్వరలో అందుబాటులోకి రానుందన్నారు.అప్పటి జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో కేటాయించిన 3ఎకరాల స్థలంలో రూ. 7 కోట్ల రెడ్ క్రాస్ నిధులతో చేపట్టిన అధునాతన భవనం నిర్మాణం తుది దశలో ఉందన్నారు. ఈ భవనంలో రేడియో థెరపీ బంకర్ ఏర్పాటుకు ఇప్పటికే పూణేలోని అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ బోర్డు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ బంకర్ లోనే లీనాక్ యంత్రాన్ని అమర్చనున్నారని తెలిపారు. ఈ చికిత్సా కేంద్రం ద్వారా కాకినాడ జిల్లాతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అనకాపల్లి, పోలవరం తదితర జిల్లాల పరిధిలోని వందలాది మంది రోగులకు అత్యాధునిక క్యాన్సర్ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు ఇప్పటివరకు కాకినాడ సర్వజన ఆసుపత్రి ప్రస్తుతం క్యాన్సర్ రిఫరల్ కేంద్రంగా మాత్రమే సేవలు అందిస్తోందన్నారు.

రెండు దశాబ్దాలుగా ఎలాంటి ఆధునికీకరణ లేకపోవడంతో ఆంకాలజీ సేవలు పూర్తి స్థాయిలో అందించలేని పరిస్థితి ఉందని కేన్సర్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్ అన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలేటర్ (ా×చీూజ) యంత్రం ఏర్పాటుతో చికిత్స నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్తున్న నిరుపేద క్యాన్సర్ రోగులకు కాకినాడ జిజిహెచ్ ఉపశమనం కలిగించనుందన్నారు.రేడియేషన్ అంకాలజీ విభాగం 2001నుండి టెలికోబాల్ట్ యంత్రంతో పనిచేస్తోందని ఆరోగ్యశ్రీ పథకం రావడానికి ముందు ఏటా 1500కొత్తకేసులు నమోదయ్యేవని అన్నారు.ప్రస్తుతం ఏటా సుమారు 800కొత్త కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఒక ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఒక సీనియర్ రెసిడెంట్, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్ తో పాటు 15 మంది జూనియర్ రెసిడెంట్ల సేవలు అందుబాటులో ఉండగా, అధునాతన యంత్ర సామాగ్రి అందుబాటులోకి రావడంతో నిపుణుల సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నాయన్నారు.ఇందులో హై ఎనర్జీ లీనియర్ యాక్సిలలేటర్, కోబాల్ట్ హెచ్డిఆర్ బ్రాకీథెరపీ,సీటీ సిమ్యులేటర్, ట్రీట్మెంట్ ప్లానింగ్ రూమ్ ఉంటాయని తెలిపారు. రూ. 7-8కోట్ల రూపాయలు విలువ చేసే కోబాల్ట్ హెచ్డిఆర్ బ్రాకీ థెరపీ యంత్రానికి ఓఎన్జీసీ నుండి ఆమోదం లభించనందున ఈ యంత్రం కొనుగోలుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని అన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యవేణి, సీఎస్ ఆరెమ్ఓ,జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ కృషితో కాకినాడ జీజీహెచ్‌లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం

## రూ.36.6 కోట్లతో రేడియోథెరపీ లీనాక్ యంత్రం, రూ.3.5 కోట్లతో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం ఏర్పాటు - కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



కాకినాడ సిటీ ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు కానుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ రిఫరల్ కేంద్రంగా మాత్రమే సేవలందిస్తున్న కాకినాడ జీజీహెచ్‌లో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి గత రెండేళ్లుగా తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఇందులో భాగంగా పలుమార్లు జీజీహెచ్‌ను సందర్శించి వైద్యులతో చర్చించడంతో పాటు, పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు వెల్లడించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని వ్యక్తిగతంగా కలిసి కాకినాడలో అధునాతన క్యాన్సర్ చికిత్సా సదుపాయాల అవసరాన్ని వివరించినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ప్రత్యేక చొరవ, నిరంతర సంప్రదింపులతో ఓఎన్జీసీ సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 36.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్ (లీనాక్) యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందని ఎంపీ తెలిపారు. లీనాక్ యంత్రం అందుబాటులోకి రావడంతో రేడియోథెరపీ వంటి అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలు కాకినాడ జీజీహెచ్‌లోనే అందుబాటులోకి రానున్నాయని, కాకినాడతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, పోలవరం తదితర ప్రాంతాల క్యాన్సర్ రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని చెప్పారు. దీంతో పాటు క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రూ. 3.5 కోట్ల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం కూడా త్వరలో అందుబాటులోకి రానుందని తెలిపారు. అలాగే రెడ్‌క్రాస్ సంస్థ రూ. 7 కోట్ల వ్యయంతో చేపట్టిన అధునాతన క్యాన్సర్ చికిత్సా భవన నిర్మాణం కూడా తుది దశకు చేరుకుందన్నారు. రెండు దశాబ్దాలుగా ఆధునికీకరణకు నోచుకోని కాకినాడ జీజీహెచ్ ఆంకాలజీ విభాగానికి ఈ ఆధునిక సదుపాయాలు కొత్త బలాన్ని అందించనున్నాయని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల రోగులకు ఈ కేంద్రం ఎంతో ఉపశమనాన్ని కలిగించనుందని తెలిపారు. కాకినాడలోనే అత్యాధునిక క్యాన్సర్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం మరింత బలోపేతం కానుందని అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఓఎన్జీసీ సంస్థ, రెడ్‌క్రాస్ యాజమాన్యానికి కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 24 నుంచి ఆర్యాపురంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



రాజమహేంద్రవరం, ఆగస్టు 22 జీఎస్బి వార్త : ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య మిషన్ అండ్ ఆశ్రమం శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో ఈనెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆశ్రమ ఇన్‌చార్జ్ హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు. 24వ తేదీ సోమవారం నుంచి సెప్టెంబర్ 3వ తేదీ గురువారం వరకు ప్రతీరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీ రాధాకృష్ణుల ఊయల ఉత్సవం, 24వ తేదీ సోమవారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు పవిత్రా రోహిణీ ఏకాదశి సందర్భంగా హరినామ సంకీర్తన, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహారాజ్ చే ఊయల లీలా విశిష్టతపై ఉపన్యాసం జరుగుతుందని వివరించారు. 25 నుంచి 3వ తేదీ వరకు శ్రీమద్ భాగవత ఉపన్యాసం భాగవతాచార్యుల వారిచే జరుగుతుందని, 28న శుక్రవారం బలరామ జయంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు గోపూజ, 30న ఆదివారం భగవద్గీత పోటీలు, 2వ తేదీ బుధవారం సాయంత్రం 7 గంటలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా భాగవత పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందన్నారు. భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని హరిదాస్ బ్రహ్మచారి కోరారు.

# ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు

## -పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నివాళులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 జీఎస్బి వార్త : పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక వంకాయల వారి వీధిలోని సిటీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ధీరోదాత్తుడు, విజ్ఞాని, రంగస్థల నటుడు, న్యాయవాది, పాత్రికేయుడు, రాజకీయ వేత్త, ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు విగ్రహానికి పీస్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు జీవిత చరిత్ర పుస్తకాలను, పెన్నులు విద్యార్థులకు అందచేసారు. సంస్థ ఉపాధ్యక్షుడు గువ్వల వెంకటేశ్వరరావు స్వాగతం పలుకుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, భారత దేశ నాయకుల చరిత్రలు తెలుసుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పీస్ సంస్థ గౌరవ కార్యదర్శి దేవత సుధాకర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు తనదైన శైలిలో ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని ఇంగ్లాంగ్‌లో బారిస్టర్ చేసి ప్రముఖ న్యాయవాదిగా మద్రాస్ హైకోర్టులో ఘనత సాధించారన్నారు. ధనార్జన చేసినా అన్ని త్యజించి బ్రిటీష్ వారి నుంచి భారతదేశ విముక్తికై గాంధీ మార్గాన సమర యోధుడిగా బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాడరన్నారు. సైమన్ కమీషన్‌కు గుండె ఎదురొడ్డటంతో వారు వెనక్కి మళ్లారని, అప్పటి ఉంచి ఆంధ్రకేసరిగా బిరుదు పొందారన్నారు. ఉపాధ్యక్షులు చల్లగాలి రామరాజు, సంస్థ కోశాధికారి సిరికి నాయుడు, జాయింట్ సెక్రటరీ గుదే వెంకటేశ్వరరావు, సలహాదారు కడియాల వీరభద్రరావు, శేషుబాబు, కుమార్, బెవర సత్యనారాయణ, హెడ్ మాస్టర్ దుర్గా ప్రసాద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, జిఆర్కె పిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# తాళ్లూరు లిఫ్ట్ పనులు శరవేగం

# సెప్టెంబర్ చివరి నాటికి రైతులకు సాగునీరు

## నాలుగోసారి లిఫ్ట్ పనులను పరిశీలించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ఆగస్టు 22 జీఎస్బి వార్త : కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద 31 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 52 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న ఈ పనులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం నాలుగోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాళ్లూరు లిఫ్ట్ కు శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేశారని, అయితే గత ఏడు సంవత్సరాలుగా సిమెంట్ పైపులు పాడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 52 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామని, దీనిపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాల కారణంగా పనులకు ఆటంకం కలుగుతోందని, ఒక్కరోజు వర్షం కురిస్తే నాలుగు రోజుల పాటు పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు. అయినప్పటికీ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని, జిందాల్ కంపెనీ ఐరన్ పైపులకు మెష్ ఏర్పాటు చేసి హై ప్రెజర్ సిమెంట్ కోటింగుతో పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కొందరు పనుల పరిశీలన పేరుతో వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గతంలో లిఫ్ట్ పని చేయనప్పుడు వారు ఏం చేశారని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతిగా ఈ ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నానని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ నియోజకవర్గానికి నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకువచ్చారని, తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఆ ప్రాజెక్టులను సాధించానని, గతంలో పని చేసిన వారు ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. తాళ్లూరు లిఫ్ట్ పనులు ఆపి మామిడాడ జ్యోతుల పాపారావు సాగునీటి పథకం పనులు చేయిస్తున్నారని కొందరు రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. మామిడాడ పథకం 3500 ఎకరాల ఆయకట్టుకు, నాలుగు గ్రామాలకు నీరు అందించేందుకు 3 కోట్ల 82 లక్షల రూపాయల సీఎస్ఆర్ నిధులతో పూర్తి చేశామని, ఆ పథకం కింద గానీ, ఈ నాలుగు సాగునీటి ప్రాజెక్టుల కింద గానీ తనకు ఒక్క ఎకరా భూమి కూడా లేదని, తన భూమికి తాను సొంతంగా బోర్లు వేయించుకుని సాగు చేసుకుంటున్నానని స్పష్టం చేశారు. వాతావరణం అనుకూలిస్తే, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సెప్టెంబర్ నెల చివరి నాటికి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, పిల్లా చంటిబాబు, రేఖ బుల్లిరాజు, జాస్తి వసంత్, ఉప్పలపాటి బుల్లెబ్బాయ్, దాసరి సీతారామకృష్ణ, పురంశెట్టి శివాజీ, సుంకవిల్లి రాజు, యర్రంశెట్టి బాబ్జి, కురుకూరి వీర వెంకట చౌదరి, శిలామంతుల వీరబాబు, పి. వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఐదు కుటుంబాలకు దారేది? దారి చూపండి

**తంటికొండ గ్రామస్తుడి ఆవేదన**



గోకవరం ఆగస్టు 22 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో తమ ఇంటికి వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే గ్రామానికి చెందిన బదిరెడ్డి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని ఆరోపిస్తూ మీడియాను ఆశ్రయించారు దిగోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బదిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ.. తంటికొండ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే మార్గం ఆక్రమణకు గురైందని, వెంటనే ఆక్రమణ తొలగించి ఐదు కుటుంబాలకు రాకపోకలకు దారి కల్పించాలని కోరారు మంచినీటి చెరువుకు సంబంధించిన స్థలంలో ఆక్రమణ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. ఒక వ్యక్తి పలుకుబడితోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకుండా నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పులు తనకు అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు ఈ విషయంలో భిన్నంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు తెలిపారు. నకిలీ పత్రాలతో ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఐదు కుటుంబాల రాకపోకలకు మార్గం కల్పించేలా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని రాంబాబు కోరారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తానని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు...

## వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన "జాతర మహోత్సవాలు"

**వైభవంగా అమ్మవారికి సారె సమర్పణ**





అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగష్టు – 22: రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస జాతర మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రావణ శుద్ద దశమి శనివారం నుండి శ్రావణ శుద్ద పౌర్ణమి శుక్రవారం వరకూ 7 రోజులపాటు అమ్మవారి ఆలయంలో జాతర వేడుకలు జరుగనున్నాయి.ప్రారంభోత్సవ రోజైన శనివారం ఉదయం 8.30 గంటల నుండి గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరుణలు, మంటపారాధన, నవగ్రహలింగార్చన, జపములు, చండీపారాయణలు, మూలమంత్రజపములు, నవవారార్చన,సూర్యనమస్కారములు, కౌముధిపూజలు (బాల), సువాసినీ పూజ, కలశస్థాపన, మంటపారాధనలు, అగ్ని ప్రతిష్టావన తదితర పూజలు వైభవంగా నిర్వహించారు. రత్నగిరి వనదేవతైన వనదుర్గమ్మకు,సత్యదేవుని తరపున దేవస్థానం పాలకమండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది, ముత్తైదువులు నూతన పట్టువస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమ, పళ్ళు, పూలు, వివిధ పిండివంటలతో కూడిన "సారె" ప్రధానాలయం నుండి మేళతాళాల నడుమ ఊరేగింపుగా వనదుర్గమ్మ ఆలయానికి తోడ్కొని వెళ్ళి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సారెను నైవేద్యంగా అమ్మవారికి నివేదించారు. తొలిరోజు బాల దేవి అవతారంలో జాతర మహోత్సవాలలో భాగంగా తొలిరోజు వనదుర్గమ్మవారు బాలా దేవి అవతారంలో భక్తులకు దర్శణమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి పారాయణ, సాయంత్రం 4 గంటల నుండి లక్ష కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. అనంతరం మహానివేదన, నీరాజన మంత్రపుష్పములు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబూరావు, అసిస్టెంట్ కమిషనర్ మంజులా దేవి, పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, కామర్సు చిరంజీవి రావు, వేములపల్లి కాంతారావు, శిరీష, తదితర అధికారులు, సిబ్బంది, స్వామివారి సేవా బృందం సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. 7 అవతారాలలో అమ్మవారు శ్రావణమాస జాతర హోత్సవాలలో భాగంగా ఈనెల 22 నుండి, 28 వరకూ వనదుర్గమ్మ తల్లి వివిధ అవతారాలలో భక్తులకు దర్శణమివ్వనున్నారు. తొలిరోజు 22 తేధీన శ్రీ బాలా దేవిగా అమ్మవారు దర్శణమివ్వగా, 23 తేధీన శ్రీ సరస్వతీ దేవి, 24 తేధీన శ్రీ అన్నపూర్ణా దేవి, 25 తేధీన శ్రీ మహాలక్ష్మీ దేవి, 26 తేధీన శ్రీ గాయత్రీ దేవి, 27 తేధీన శ్రీ వారాహి మాత, 28 తేధీన శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్లుగా భక్తులకు దర్శణమిస్తారు. 28 తేధీ ఆఖరు రోజున ఉదయం 11 గంటలకు జరిగే చండీహోమం పూర్ణాహుతితో జాతర కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి.

## వైభవంగా శ్రీసత్యదేవుని పల్లకీసేవ.



అన్నవరం,(జి ఎస్ బి వార్త),ఆగష్టు – 22 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుడు, అమ్మవారు తిరుచ్చిపై ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగాల్సి ఉండగా, వాతావరణం మబ్బుగా మారడంతో రాజగోపురం లోపలి భాగం గూండా స్వామి, అమ్మవారు ఆలయ ప్రాకారం చుట్టూ పల్లకీలో వైభవంగా ఊరేగారు. ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు పల్లకీసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఏఈఓ భాస్కర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు,వేధపండితులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోతి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ఆగస్టు 22, జిఎస్బి వార్త : జగ్గంపేట మండలం బలబద్రపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మరోతి కృష్ణ తల్లి చంద్ర లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టిటిడి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ కృష్ణ ఇంటికి వెళ్లి చంద్ర లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించి మరోతి కృష్ణను , తండ్రి మరోతి సత్తిబాబులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, మారిశెట్టి భద్రం, దాసరి సీతారామకృష్ణ, మండల టిడిపి ఉపాధ్యక్షులు పోంద్రు బాలనాగు గల్లా రాము, యర్ర పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి భాస్కరరావును సత్కరించిన ప్రత్తిపాడు బార్ అసోసియేషన్



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 22 : కాకినాడ జిల్లా పిఠాపురం 12 వ జిల్లా కోర్టు న్యాయమూర్తి భాస్కరరావును శనివారం ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ నందు ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు ఆద్వర్యంలో జడ్జి భాస్కరరావు ను పూలమాలలు, దుస్సాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ యావన్మంది సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కి కృషి చేసిన మహిళా సర్పంచ్ సత్య నందం

**మాజీ ఎమ్మెల్యే చంటిబాబు , సామాజిక వేత్త పాఠం శెట్టి.**



గోకవరం మండలం లో రంప యర్రం పాలెం మాజీ సర్పంచ్ గా దంగేటి సత్య నందం అకాల మృతి పట్ల జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు, సామాజిక వేత్త పాఠం శెట్టి సూర్య చంద్ర తీవ్ర సంతాపం తెలియజేశారు. శనివారం సత్య నందం గృహానికి వెళ్లి వారి ఇరువురు సత్య నందం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ అభివృద్ధి కి మహిళల సర్పంచ్ ఆమె చేసిన కృషి కి ప్రజల హృదయాలలో స్థిర స్థాయిగా నిలిచే పోతుందని అన్నారు.

## శ్రీవారి సేవలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి



ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) ఆగస్టు 22 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు జడ్జి గారికి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, ప్రసాదాలను అందించారు. ఆలయ అధికారులు, సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## "కంబాల శ్రీనివాసరావు ని సత్కరించిన ఎమ్మెల్సీ సోము..

కోరుకొండ ఆగస్టు 22 (జిఎస్ బి వార్త) : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ–1 కంబాల శ్రీనివాసరావు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ని రాజమండ్రిలోని ఆయన కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో, మర్యాద పూర్వకంగా కలిశారు. సోము వీర్రాజు కి పుష్పగుచ్చం అందజేసారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు కంబాల శ్రీనివాసరావుకి అభినందనలు తెలిపి, ఆశీస్సులు అందించారు. శాలువా కప్పి కంబాల శ్రీనివాసరావు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాలొనారు.



## ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన "కంబాల"



గోకవరం ఆగస్టు 22జి స్ బి వార్త : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ–1 కంబాల శ్రీనివాసరావు గారు ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారిని రాజమండ్రిలోని ఆయన కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో, మర్యాద పూర్వకంగా కలిశారు. సోము వీర్రాజు గారికి పుష్పగుచ్చం అందజేసారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు గారు కంబాల శ్రీనివాసరావు గారికి అభినందనలు తెలిపి, ఆశీస్సులు అందించారు. శాలువా కప్పి కంబాల శ్రీనివాసరావు గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వినియోగ నిర్మూలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**...అనపర్తి ఎమ్మెల్యే: నల్లమిల్లి.**




పెదపూడి(జి ఎస్ బి వార్త) : పెదపూడి మండలం గొల్లల మామిడాడ ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో డ్రగ్స్ రహిత సమాజం – మాదకద్రవ్యాలు వినియోగ నిర్మూలన" అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు,ఆశా వర్కర్లు, సచివాలయ, ఉద్యోగులు, మండలాధికారులు, పోలీసులతో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం అనేది ఒక కాన్సెప్ట్ గా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతో ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ ను నిర్మూలించాలి, నార్కోటిక్ రహిత ఆంధ్రప్రదేశ్ గా దీన్ని తీర్చిదిద్దాలి అనే ఆలోచనతో ముందుకు వెళ్ళడం అదే సమయంలో భారతదేశం కూడా ఆ విధంగానే ఉండాలి అని వ్యసన రహిత భారతదేశంగా ఈ భారతదేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్న నేపథ్యంలో మనవంతు బాధ్యతగా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మేధావులు కృషి చేయాలి దానికోసం మనందరం కలిసిగట్టుగా అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాజకీయాలకు, అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా, కులాలకు అతీతంగా అందరం కూడా కలిసికట్టుగా ఈ మాదక ద్రవ్యాల మీద పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఒక గొల్లల మామిడాడ, పెదపూడి మండలం, అనపర్తి నియోజకవర్గమో కాదు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా దీన్ని స్వీకరించాల్సిన అవసరం ఉంది. 2024 లో ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈగల్ టీమ్ ని ఏర్పాటు చేయడం రవికృష్ణ ఐజీ గా పెట్టి ఎక్కడ మాదకద్రవ్యాలు నిర్మూలించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముందుకు వెళ్ళడం జరుగుతుందని,కానీ ఈ మారకద్రవ్యాలకి అలవాటు పడిన వ్యక్తులు ఒక్కసారిగా వాళ్ళలో మార్పు రాదు ఇది చాలా తీవ్రమైన సమస్య వారికి అలవాటు పడి వారు ఆ లోకంలో విహరించే పరిస్థితులు ఉన్నప్పుడు ఏ విధంగా ఎంత డబ్బు ఖర్చు పెట్టయినా దాన్ని సంపాదించుకొని దాన్ని సేవించాలనే ఒక ఆలోచనతో ఉంటారు. దానివలన నేర ప్రవృత్తి పెరుగుతుంది. ఇది ఒక విషసర్కిల్ ఆ విష సర్కిల్ లో చిక్కుకున్న యువతని మనం రక్షించాలి అంటే అందులో తల్లిదండ్రుల పాత్ర, ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం మీరు అబ్జర్వ్ చేసుకొని వారిలో మార్పును గమనించి తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ద్వారా లేదా వైద్యుల దగ్గరికి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ద్వారా వారిలో మార్పు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంగన్వాడీస్ ఆశా వర్కర్స్ ఎవరైతే ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం కృషి చేస్తున్న అధికార బృందాలు ఉన్నాయో వాళ్ళందరినీ ఇన్వాల్వ్ చేసి వారందరితో సమావేశం పెట్టుకున్నప్పుడు అదేవిధంగా మరి ఇక్కడ కొంతమంది మీడియా ప్రతినిధులు కూడా దీనికోసం కృషి చేయడానికి ముందుకు వస్తా ఉన్నారు. ముఖ్యంగా శివనారాయణరెడ్డి చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీళ్ళందరినీ ఇన్వాల్వ్ చేసి ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా మనం నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందనేది కూడా ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నానని తెలిపారు. తప్పనిసరిగా ఈగల్ ఎస్ఐ, సిఐ చెప్పినట్టుగా గ్రామ గ్రామాన అవగాహన కలిగించాలి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, పెదపూడి మండలం కూటమి నాయకులు, గొల్లల మామిడాడ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవం





పెదపూడి(జి ఎస్ బి వార్త) : పెదపూడి మండలం గొల్లల మామిడాడలో గొల్లల మామిడాడ బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరియు రాజయోగిని దిది ప్రకాష్ మణి19వ పుణ్యతిథి సందర్భంగా గొల్లల మామిడాడ బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డిలు ప్రారంభించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ చేసారు.అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇద్దరు మహోన్నతమైన వ్యక్తులకు సంబంధించి రెండు కార్యక్రమాల సందర్భంగా మనం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమంలో మనందరం పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని ఒకటి రాజయోగిని దాది ప్రకాష్ మణి 19వ పుణ్యతిథి, మరొకటి మెగాస్టార్ చిరంజీవి జన్మదినం. ఈ రెండిశీటిని పురస్కరించుకొని ఇక్కడ రక్తదాన శిబిరాన్ని మనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, పెదపూడి మండలం కూటమి నాయకులు, గొల్లల మామిడాడ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రారంభమైన శ్రీ స్వామివారి పవిత్ర ఉత్సవాలు

**భక్తి జనసంద్రంగా వాడపల్లి**

ఆత్రేయపురం ( జీఎస్ బి వార్త) ఆగస్టు 22 : వాడపల్లి వాసుడు శ్రీనివాసుని దానికి శనివారం భక్తజన సందోహం తరలివచ్చింది. ఏడు ప్రదక్షిణల వ్రతాలు ఆచరించేవారు, సాధారణ భక్తులతో, వారి గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వివిధ రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గౌతమి గోదావరిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జామునే సుప్రభాత సేవ, తొలి హారతి, నీరాజనం, ఐశ్వర్య లక్ష్మీ హోమం, బాల భోగం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని క్షేత్రపాలకులను, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామివారిని భక్తులు దర్శించారు. ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. డిప్యూటీ కమిషనర్ తోపాటు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, పేద పండితులు, సేవా కార్యకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





# సినీ కబుర్లు

## బ్యాక్ లెస్ అందాలతో పిచ్చెక్కిస్తున్న నోరా ఫతేహి!



అందాలు ఆరబోయడంలో కూడా ఒక కళ ఉంటుందని ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోయిన్స్ ప్రత్యేకించి మరి చూపెడుతున్న విషయం తెలిసిందే. అందాలు ఆరబోయడం అంటే చిట్టిపొట్టి బట్టలు వేసుకోవడమే కాదు ఆ ఫ్యాషన్ సెన్స్ లో కూడా తమ అభిరుచులను చూపిస్తూ అభిమానులను ఆకట్టుకోవడం.. అంతేకాదు ఇలా గ్లామర్ వలకబోయడం అందరి తరం కాదు అని కొంతమంది ప్రత్యేకించి నిరూపిస్తున్నారు. అలాంటి వారిలో సొగసుల సుందరి నోరా ఫతేహీ కూడా ఒకరు. అందం అభినయంతో చక్కటి నడుమొంపులతో అందరి దృష్టిని ఆకట్టుకునే ఈ ముద్దుగుమ్మ.. మరొకసారి బ్యాక్ లెస్ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఆ లేటెస్ట్ ఔట్ ఫిట్ చూపరులను విపరీతంగా ఆకట్టుకుంటోందని చెప్పవచ్చు. లైట్ ఆరెంజ్ స్లీవ్ లెస్ లాంగ్ ఫ్రాక్ ధరించిన ఈమె బ్యాక్ లెస్ అందాలతో పచ్చని చెట్ల మధ్య చాలా గ్లామర్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా ప్రకృతి కూడా పరవశించేలా తన లేటెస్ట్ ఔట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. మొరాకో తీర ప్రాంతాలలో తోటలలో తిరుగుతూ ఆ ప్రాంతాన్ని ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ప్రపంచస్థాయి కీర్తిని మించి తన మూలాలతో ఆమెకున్న బంధం ఎంత లోతైనదో ఈ ఫోటోలు నిరూపిస్తున్నాయి. ఇక ఈమె కెరియర్ విషయానికి వస్తే డాన్సర్ గా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె మోడల్,సింగర్, రియాలిటీ షో జడ్జ్ అంతకుమించి నటి కూడా.. రోర్ టైగర్స్ ఆఫ్ ది సుందర్బన్స్ సినిమా ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. తెలుగులో టెంపర్, కిక్ 2, లోఫర్ , ఊపిరి వంటి చిత్రాలలో ఆడి పాడింది. ప్రత్యేకించి బాహుబలి సినిమాలో మనోహరి పాటతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం స్పెషల్ సాంగ్స్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. తెలుగులో చివరిగా మట్కా సినిమాలో నటించినది. ఇక ఇప్పుడు కాంచన ఫోర్ చిత్రంతో మళ్ళీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యింది నోరా ఫతేహీ. ఇకపోతే నోరా ఫతేహి కూడా సోషల్ మీడియాలో విపరీతంగా ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆమెను ముడిపెడుతూ వైరల్ చేస్తున్న వదంతులు ఆమెను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మొన్నటికి మొన్న మొరాకో ఫుట్బాల్ ఆటగాళ్లయిన యాస్సిన్ బౌనౌ అలాగే అష్రాఫ్ హకీమీ లతో ఈమె రిలేషన్ లో ఉంది అంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ చేశారు. అయితే వీటిని ఆమె స్పందించింది. వారు కేవలం తన స్నేహితులు మాత్రమేనని ఎప్పటికీ ప్రేమ భాగస్వాములు కాదు అంటూ స్పష్టం చేసింది. ఏది ఏమైనా తన పని తాను చేసుకుపోయినా ఇలాంటి రూమర్స్ ఎదుర్కోవడం నిజంగా బాధాకరం అని చెప్పాలి.



ముత్యాల రంగు చీరలో నిధి అగర్వాల్ రూపం అద్భుతమైన గ్లామర్ మరియు హుందాతనంతో మెరిసిపోతోంది.

## 'రాకా' కోసం దీపిక లాభాల్లో వాటా అడగలేదా?



తెలుగు చిత్రసీమలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, రెబెల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న -స్పిరిట్- చిత్రం నుంచి దీపికా పదుకోణ్ ని తప్పించడంపై నిరంతర చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ టాపిక్ కి ముగింపు అన్నదే కనిపించడం లేదు. ప్రారంభంలో ఎనిమిది గంటల పనిదినాల నిబంధన వల్లే అగ్ర నటి దీపిక ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారని వార్తలు వచ్చినా అసలు కారణం వేరే ఉందంటూ నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో సంచలన విషయాలు వెల్లడించారు. ఇటీవల వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో దీపికా ఈ సినిమా నికర లాభాల్లో ఏకంగా 10 శాతం వాటా డిమాండ్ చేశారని.. అక్కడే ఇరువర్గాల మధ్య తీవ్ర విభేదాలు మొదలయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంపై ప్రణయ్ రెడ్డి వంగా మరింత మాట్లాడుతూ.. దాదాపు ఏడాది పాటు దీపికాను నమ్మి సినిమాకు సంబంధించిన చాలా సీక్రెట్లు, కథాంశాన్ని షేర్ చేసామని తెలిపారు. అయితే ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆ కీలక వివరాలు లీక్ కావడం తమను తీవ్రంగా కలచివేసిందని.. అందుకే ఆమెను తొలగించే నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. నిజానికి -స్పిరిట్-తో పాటు భారీ బడ్జెట్ చిత్రం -కల్కి 2898 ఏడీ- సీక్వెల్‌లోనూ దీపిక అవకాశాలను కోల్పోవాల్సి వచ్చిందనే వార్త నెట్టింట వైరలైన సంగతి తెలిసిందే. స్పిరిట్- నుంచి వైదొలిగిన అనంతరం దీపికా పదుకోణ్ -రాకా- అనే మరో టాలీవుడ్ ప్రాజెక్ట్‌పై సంతకం చేశారు. అయితే ఇక్కడే సినీ ప్రియులు, నెటిజన్లలో రకరకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారీ ప్రాజెక్టులలో నటిస్తే 10 శాతం లాభాల వాటాతో పాటు కఠినమైన పనివేళల నిబంధనలను విధించిన దీపికా.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన నటించే -రాకా- కోసం ఇలాంటి కండిషన్లు పెట్టలేదా? రాకా నిర్మాతలను కూడా ఇలాగే 10 శాతం వాటా డిమాండ్ చేశారా? లేక హాలీవుడ్ రేంజులో రూపొందుతున్న ఈ మూవీ అవకాశం కోసం తన వ్యక్తిగత నిబంధనలు.. లాభాల్లో వాటాల విషయంలో రాజీ పడ్డారా? అనే కోణంలో చర్చలు సాగుతున్నాయి. ఎంట్రీపై 'స్పిరిట్' నిర్మాత క్లారిటీ అయితే -రాకా- ప్రాజెక్ట్ కోసం దీపికా తన పట్టును పక్కనబెట్టి సాధారణ పారితోషికానికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉంటారని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశంలో వరుస సక్సెస్‌లు సాధించిన వేళ చూపించిన డిమాండ్లు అన్ని వేళలా వర్కవుట్ కావు కాబట్టి.. అక్కడ తన ప్రతిపాదనలను పక్కనబెట్టి రాజీకొచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా తిరుగులేని క్రేజ్ ఉన్న -స్పిరిట్- వంటి పాన్-ఇండియా అవకాశాన్ని వదులుకుని దీపిక దుస్సాహసమే చేసిందని విశ్లేషిస్తున్నారు. స్పిరిట్, రాకా సినిమాలు విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద వచ్చే ఫలితాలు, వసూళ్ల ఆధారంగానే దీపిక తీసుకున్న ఈ నిర్ణయం సరైనదా కాదా అనేది తేల్తుంది. ప్రస్తుతం దీపిక రాకాపై దృష్టి సారించి ముందుకు సాగుతుండగా సోషల్ మీడియాలో మాత్రం ఈ ప్రాఫిట్ షేరింగ్ రచ్చ హాట్ టాపిక్‌గానే కొనసాగుతోంది.

## 'వారణాసి' స్టార్ పృథ్వీరాజ్‌పై షాకింగ్ క్రిటిసిజం



మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఇటీవల పాన్ ఇండియా స్టార్ డమ్ ని ఆస్వాధిస్తున్న సంగతి తెలిసిందే. అతడు మోహన్ లాల్, చిరంజీవి, సల్మాన్ ఖాన్ లాంటి పెద్ద స్టార్ల సినిమాల్లో నటించాడు. ఇప్పుడు ఏకంగా సూపర్ స్టార్ మహేష్- రాజమౌళి కాంబినేషన్ లోని భారీ పాన్ వరల్డ్ మూవీ -వారణాసి-లో నటిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. అయితే వారణాసి గురించి ముచ్చటిస్తున్న ఈ సమయంలో పృథ్వీరాజ్ కథానాయకుడిగా నటించిన -ఖలీఫా- మూవీపై క్రిటిసిజం వేడెక్కిస్తోంది. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచే నెగెటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. మునుపు ట్రైలర్ వచ్చినప్పుడే విమర్శలు ఎదుర్కొన్న ఈ చిత్రం, థియేటర్లలోకి వచ్చాక ప్రథమార్థం నుంచే తీవ్ర అసంతృప్తిని మిగిల్చిందని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా నెటిజన్లు రివ్యూలు ఇచ్చారు. మేకర్స్ విజువల్స్ పరంగా సినిమాను ఎంత స్టైలిష్‌గా తీర్చిదిద్దినా పాతబడిన కథ, పేలవమైన స్క్రీన్‌ప్లే కారణంగా ఇది బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశపరిచిందని ప్రేక్షకులు తెగేసి చెప్తున్నారు." ఈ సినిమాపై వచ్చిన ప్రధాన ఫిర్యాదులలో కథా వేగం ఒకటి. సినిమా అసలు కథలోకి వెళ్లడానికి దాదాపు 40 నిమిషాల సమయం తీసుకుందని.. పాత్రల మధ్య ఎలాంటి ఎమోషనల్ కనెక్ట్ లేకపోవడం సినిమాకి పెద్ద మైనస్‌గా మారిందని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేశారు. రొటీన్ స్మగ్లింగ్ అండ్ రివేంజ్ డ్రామాతో రూపొందించిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఫిజిక్ .. కొన్ని యాక్షన్ సీక్వెన్సెస్ మాత్రమే కాస్త ఊరటనిచ్చాయి. పాయింట్ పరంగా ఇంటర్‌వెల్ బ్లాక్, అలాగే మోహన్‌లాల్ లాంటి నటుల క్యామియో రోల్స్ కాస్త ఆకట్టుకున్నా సుదీర్ఘంగా సాగే సెకండ్ హాఫ్ ప్రేక్షకులను తీవ్రంగా విసిగించిందని పెదవి విరుస్తున్నారు. ఈ చిత్రంపై కామెంట్ల వర్షం కురుస్తోంది. అప్‌కమ్ హీరోలు కూడా రిజెక్ట్ చేసేంత ఔట్ డేటెడ్ కథతో పృథ్వీరాజ్ ఈ సినిమా చేయడం ఏంటని నెటిజన్లు విస్మయం వ్యక్తం చేశారు. ఇది 1999లో వచ్చి ఉంటే కూడా జస్ట్ యావరేజ్ అయ్యేదని.. జేక్స్ బిజోయ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ లౌడ్‌గా.. రొటీన్‌గా ఉండి ఆకట్టుకోలేకపోయిందని పెదవి విరిచారు. జెమిని టీవీ, మా టీవీల్లో నిత్యం వచ్చే పాతకాలం టీవీ సినిమాల లెవెల్ స్టోరీ లైన్ అని ప్రేక్షకులు సోషల్ మీడియాలో ఎద్దేవా చేశారు. ఇంతకుముందు పృథ్వీరాజ్ తీసిన -కడువ- వంటి మాస్ కమర్షియల్ సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా మిగిలాయని... ఆయనకు ఇలాంటి ఫార్ములా పాత్రలు అసలు సెట్ అవ్వవని సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమ క్రైమ్ థ్రిల్లర్లు, ఇన్వెస్టిగేషన్ డ్రామాలు, గ్రామీణ నేపథ్యం ఉన్న కథలను అద్భుతంగా తీయగలదు కానీ ఇలాంటి ప్రాపర్ మాస్ కమర్షియల్ సినిమాలను తీయడంలో తరచుగా తడబడుతుందని విశ్లేషిస్తున్నారు. అడ్వాన్స్ రూపంలో కమిట్‌మెంట్స్ ఉండటం వల్లే పృథ్వీరాజ్ ఇలాంటి బలహీనమైన స్క్రిప్టులను ఎంచుకుంటున్నారని కొందరు విమర్శిస్తున్నారు. మొత్తానికి వర్సటైల్ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న పృథ్వీరాజ్ నుంచి ఇలాంటి రొటీన్ మాస్ కమర్షియల్ సినిమా రావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సోషల్ మీడియాలో వస్తున్న రివ్యూలు, నెగెటివ్ టాక్ చూస్తుంటే -ఖలీఫా- ప్రేక్షకులకు ఒక పెద్ద -స్కిప్ మూవీ- అనే వార్నింగ్‌లా మారింది. మంచి కథలను ఎంచుకోవడంలో పేరుగాంచిన పృథ్వీరాజ్ తదుపరి ప్రాజెక్టుల్లోనైనా బలమైన స్క్రిప్టులను ఎంచుకుని తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. ఖలీఫాను విమర్శిస్తూనే... రాజమౌళి- మహేష్ లతో -వారణాసి- అతడి కెరీర్ ని మరో లెవల్ కి తీసుకెళ్లగలదని కూడా ఫ్యాన్స్ ప్రత్యేకంగా విష్ చేస్తుండటం ఆసక్తికరం.

## ప్రాణమిచ్చేయడమే కాదు దూరం పెట్టడంలోను మాస్ రాజా!



మాస్ మహారాజా రవితేజ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ -ఇరుముడి-. -నిన్ను కోరి-, -మజిలీ-, -ఖుషి- వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో కుటుంబ కథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కాగా రవితేజతో ఉన్న అనుబంధం.. ఆయన వ్యక్తిత్వం గురించి శివ నిర్వాణ షేర్ చేసిన ఆసక్తికర విషయాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. తనకు నచ్చిన వారికి.. తనతో సరిగ్గా సింక్ అయిన వ్యక్తులకు రవితేజ ప్రాణం ఇస్తారని.. అదే సమయంలో నచ్చకపోతే అంతే తెలివిగా దూరం పెడతారని శివ నిర్వాణ వ్యాఖ్యానించారు. రవితేజ తనవారికి ఇచ్చే ప్రాధాన్యత గురించి శివ నిర్వాణ ఒక ఇంటర్వ్యూలో సరదా సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు. ఒక ఇంటర్వ్యూ సమయానికి తాను సరైన షర్ట్ తెచ్చుకోకపోతే రవితేజ ఏమాత్రం సంకోచించకుండా తన షర్ట్‌నే ఇచ్చారని చెప్పారు. --అది కొంచెం లూజ్‌గా ఉండటం వల్ల నాకు సరిపోయింది. కాస్ట్యూమర్‌కి చెప్పి నాకు షర్ట్ ఇప్పించారు. మనిషి నచ్చితే ఆయన ఇచ్చే ప్రాధాన్యత వేరేలా ఉంటుంది... ఎవరినీ ఇబ్బంది పెట్టరు.. తాను ఇబ్బంది పడరు-- అని రవితేజ మనస్తత్వాన్ని శివ నిర్వాణ వివరించారు. ఈ సందర్భంగా -ఇరుముడి- సినిమా విశేషాలను కూడా దర్శకుడు వెల్లడించారు. మానవ సంబంధాలు, భావోద్వేగాల కలబోతగా ఈ కథ సాగుతుందని చెప్పారు. అయ్యప్ప స్వామి దీక్షా నేపథ్యం సినిమాకు ఒక ముఖ్యమైన పొర లాంటిదని.. అయితే ఇది కేవలం భక్తికి మాత్రమే పరిమితమైన చిత్రం కాదని తెలిపారు. తండ్రీకూతుళ్ల మధ్య ఉన్న బలమైన అనుబంధం... వారి జీవితాల్లో వచ్చే మార్పులే ఈ కథకు అసలైన ఆత్మ అని శివ నిర్వాణ స్పష్టం చేశారు. రవితేజలోని ఊరమాస్ ఎనర్జీని చూపిస్తూనే... ఇప్పటివరకు ఎవరూ చూడని కొత్త తరహా భావోద్వేగమైన నటనను ఈ సినిమాలో ప్రదర్శించారని కొనియాడారు. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియా భవానీ శంకర్ (కావేరి పాత్రలో) నటిస్తుండగా... రవితేజ కూతురిగా బేబీ నక్షత్ర ..సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వాసిక వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నటీనటులందరూ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని.. ప్రతి బంధాన్ని చాలా ఆర్గానిక్‌గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఈ కథపై నమ్మకంతో నిర్మించిన మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ల సహకారం మరువలేనిదని... జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమా ఎమోషనల్ గ్రాఫ్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లిందని తెలిపారు. ౘాశ్రీంశీ =ఘుం - మారేడుమిల్లి- సీలేరు టూరిజానికి టాలీవుడ్ బిగ్ బూస్ట్! విష్ణు శర్మ ఛాయాగ్రహణం, ప్రవీణ్ పూడి ఎడిటింగ్, సాహి సురేష్ ఆర్ట్ డిజైన్‌తో సాంకేతికంగానూ ఈ చిత్రం ఎంతో ఉన్నతంగా రూపుదిద్దుకుందని దర్శకుడు పేర్కొన్నారు. ఫ్యామిలీ, సెంటిమెంట్, ఆధ్యాత్మికత, మాస్ ఎలిమెంట్స్ అన్నీ కలగలిపి ప్రేక్షకులు కోరుకునే థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను -ఇరుముడి- అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రవితేజ కెరీర్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## రవితేజకు ఈసారి హిట్ పడినట్టేనా?




వరుస పరాజయాల తర్వాత రవితేజ చేసిన 'ఇరుముడి' ఆయన కెరీర్‌లో పూర్తిగా భిన్నమైన ప్రయత్నం. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్ కాదు. తండ్రీ-కూతుళ్ల అనుబంధం, బాలికల భద్రత, వారి సాధికారత వంటి సామాజిక అంశాలను థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కలిపి చెప్పే ప్రయత్నం చేసింది. త్రినాథ్ పాత్రలో రవితేజ చాలా కాలం తర్వాత నటుడిగా తన సత్తా చాటారు. మాస్ మహారాజా ఇమేజ్‌కు దూరంగా, ఒక తండ్రిగా ఆయన చూపించిన భావోద్వేగ నటన సినిమాకు ప్రధాన బలం. చిన్నారి నక్షత్ర కూడా కీలక పాత్రలో అద్భుతంగా నటించింది. ప్రియా భవానీ శంకర్, సాయికుమార్ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. శివ నిర్వాణ ఎంచుకున్న ప్రధాన కథాంశం సామాజికంగా చాలా ప్రాధాన్యత కలిగినది. ఇద్దరు తండ్రులు.. తమ కూతుళ్లను పెంచే రెండు విభిన్న విధానాల ద్వారా బాలికలకు ధైర్యం చెప్పడం, సమస్యలను ఎదుర్కొనేలా చేయడం అనే అంశాన్ని బలంగా చూపించారు. ఫస్ట్ హాఫ్‌లో థ్రిల్లర్ టెన్షన్ బాగా వర్కవుట్ కాగా, తండ్రీ-కూతుళ్ల ఎమోషన్స్ సినిమాకు హృదయంగా నిలిచాయి. అయ్యప్ప స్వామి నేపథ్యం, రెండు పాటలు, జీవీ ప్రకాష్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు అదనపు బలం. అయితే ప్రారంభంలో కొన్ని నిమిషాలు, ట్విస్ట్ తర్వాత వచ్చే ప్రీ-క్లైమాక్స్ భాగాలు కాస్త ఫార్ములాయిక్‌గా అనిపిస్తాయి. మొత్తానికి 'ఇరుముడి' సందేశంతో పాటు బలమైన భావోద్వేగాలను అందించే సినిమా. ముఖ్యంగా క్లైమాక్స్ ప్రేక్షకులను కదిలించే అవకాశం ఉంది. రవితేజ కెరీర్‌లో ఒక మంచి, గౌరవప్రదమైన ప్రయత్నంగా నిలుస్తుంది.



అనుకృతి వాస్ తన సహజమైన ఆకర్షణతో అభిమానులను కట్టిపడేస్తోంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## US Aircraft Carrier Arrives in Middle East, Relieving Long-Deployed USS Lincoln



Washington: The Asia-based USS George Washington aircraft carrier is now operating in the Middle East, the US military said Thursday, relieving a long-deployed carrier following reports of mental health challenges and supply shortages aboard while it was supporting the Iran war. US Central Command, which oversees military operations in the Middle East, said on social media that the carrier arrived in the region Wednesday. It was not clear when the USS Abraham Lincoln would arrive back in the US or whether it would make a port stop along the way, but the journey takes just over a month. The Washington arrived as concerns have grown about the Lincoln's lengthy deployment, which has included a record-setting uninterrupted time at sea of more than 250 days, and about reports of crew stress and poor mental health, as well as supply shortages, including food and hygiene products. Several Democratic lawmakers have pressed the Department of Defence for accountability over conditions aboard the Lincoln, which Defence Secretary Pete Hegseth has said were "completely misrepresented."

Hegseth spoke with the Lincoln's crew last week, and Adm. Brad Cooper, head of US Central Command, visited this past weekend. In an editorial published Sunday by The Wall Street Journal, Cooper said the crew "delivered a performance for the ages, and now you are going home." Extended deployments of carriers wear on service members who are away from home for long periods and increase strain on the ship and its equipment. While renewed hostilities between the US and Iran calmed in recent weeks, the Navy is enforcing a reimposed blockade on Iranian ports in the Strait of Hormuz, and the Trump administration has offered no clarity on how it intends to wind down the war.

Hegseth has said the US can maintain the blockade "indefinitely." President Donald Trump this week downplayed reports about conditions on the Lincoln, which left its homeport in San Diego in November and arrived in the Middle East in January. Trump called the nearly nine months at sea that the sailors endured a "good period of time" but added that "over the years, we've had them out there much longer."

Trump told reporters Monday that he spoke with a retired admiral over the weekend who recounted being on ships for "much longer." Trump said the admiral assured him that the Lincoln is "beautifully maintained and beautifully taken care of." Trump did not name the admiral. In a statement Sunday after visiting the Lincoln, Cooper praised the carrier's leaders for prioritising mental health and resilience. "History will record this deployment as one of the most operationally intense and consequential of the modern era," Cooper said. The Washington joins the USS George H.W. Bush in the Middle East, leaving Asia without an American carrier strike group at a time when China has shown more signs of aggression. The lack of a US carrier in the Pacific may be short-lived if the Navy deploys another in the next couple of months. But it shows how the open-ended operations with Iran are running some American sailors ragged, analysts say, while the Trump administration further retreats from the Asia-Pacific region and focuses on the Western Hemisphere.

## Ex-Pakistan PM Khan Taken Back to Jail After Hospital Checks: Govt



Former Pakistan prime minister Imran Khan was transferred back to jail early on Friday, hours after being taken to a private hospital for court-ordered medical checks, the information minister said. "A team of qualified doctors... declared him medically fit. After the completion of this entire process, he was transferred back to Adiala Jail," Attaullah Tarar wrote on X about 73-year-old Khan's health checks at the Shifa International Hospital in the capital Islamabad.

## Naidu Proposes Bullet Train Corridor Connecting Tamil Nadu, Andhra Pradesh, and Karnataka

Mahabalipuram:Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu proposed the development of an integrated high-speed bullet train corridor connecting Amaravati, Bengaluru, and Chennai via Kuppam in Andhra Pradesh. Emphasizing regional economic potential in the Southern Zonal Council meeting, Naidu highlighted that collective initiatives among the southern states are essential for the region to serve as a driving force in building a Viksit Bharat (Developed India), while noting that resolving long-pending interstate and regional matters requires mutual trust and close cooperation between state administrations and the central government.

Beyond rail infrastructure, the Chief Minister outlined several inter-state initiatives, including the establishment of an interstate spiritual tourism circuit linking Tirupati with northern pilgrimage destinations such as Kashi, Ayodhya, and the Char Dham. He also advocated for a regional consortium combining universities and skill development institutes across the southern states to enhance workforce readiness, while urging the Centre to expedite approvals for the Visakhapatnam and Vijayawada metro rail projects and resolve pending issues related to the Andhra Pradesh Reorganisation Act.

Addressing regional water management, Naidu called on Andhra Pradesh, Telangana, Karnataka, and Tamil Nadu to work in close coordination on river-water sharing. He pointed out that over 500 TMC (thousand million cubic feet) of water could be diverted through the Godavari–Cauvery river-linking project, offering a permanent solution to Tamil Nadu's recurring water shortages. To achieve this, he proposed formulating a long-term national roadmap for the broader Ganga–Cauvery river link and stressed the importance of preparing time-bound Detailed Project Reports (DPRs) to ensure swift regulatory clearances for major river-linking initiatives.



## Tight Security at Chandigarh-Mohali Border Points as Qaumi Insaf Morcha's Punjab Bandh Kicks In



Chandigarh:Shops and markets remained shut at some places in Punjab on Friday morning while security was tightened at the Chandigarh-Mohali border points in the wake of a 'Punjab Bandh' call given by the Qaumi Insaf Morcha to press for the release of 'Bandi Singhs' (Sikh prisoners). The call for the bandh has been given from 7 am to 2 pm. Heavy police deployment has been made at many places in the state, including Amritsar, Ludhiana and Jalandhar, to maintain law and order. Chandigarh Police personnel, including the Rapid Action Force (RAF), have been deputed along the barricades put up at the Mohali-Chandigarh border points. Supporters of the Qaumi Insaf Morcha parked their vehicles at several places, including Mohali and Patiala, to create blockades, causing inconvenience to the commuters. Shops at several places, including Sangrur and Mohali, remained shut. However, medical shops remained open. A federation of private schools has already announced a school holiday on Friday in the wake of the bandh call, while the Panjab University has rescheduled exams scheduled for the day. Morcha leaders have sought support from every section of society, including traders, shopkeepers, commercial establishments, transporters and educational institutions, to make the bandh a success. However, essential services such as medical emergencies, travel to airports, exams and wedding ceremonies have been allowed, the Morcha leaders said. Several organisations, including the Shiromani Gurdwara Parbandhak Committee (SGPC), Shiromani Akali Dal (Punar Surjit General) and Shiromani Akali Dal Waris Punjab De have extended their support to the bandh call. Farmers' bodies like Bharti Kisan Union (Rajewal) have also come out in support of the shutdown, while Kisan Mazdoor Morcha leader Sarwan Singh Pandher has urged people to make it a success.

The Morcha has been demanding parole for Jagtar Singh Hawara, who is serving a life sentence for the assassination of then Punjab chief minister Beant Singh in 1995. Chief Minister Bhagwant Mann has already met Punjab Governor Gulab Chand Kataria, favouring a 10-day parole for Hawara so that he could meet his ailing mother. Besides Hawara, the Morcha has been demanding the release of other 'Bandi Singhs', including Balwant Singh Rajoana and Devinderpal Singh Bhullar. Rajoana is a convict in the 1995 assassination of Beant Singh, while Bhullar is serving a sentence in connection with a 1993 bomb blast case in Delhi. The Qaumi Insaaf Morcha has been holding a prolonged protest at Sector 52-53 in Chandigarh and the adjacent YPS Chowk in Mohali since January 7, 2023, as part of its campaign for the release of Sikh prisoners.

## Amazon MGM Studios Unveils VIBE Poster; Teaser Out Tomorrow

Amazon MGM Studios today unveiled the teaser poster for its upcoming theatrical film VIBE, offering audiences another intriguing glimpse into Kunal Kemmu's high-stakes action comedy while raising even more questions about the unlikely quartet caught in the middle of it all. The brand-new poster features Preity G Zinta commanding attention in a striking boss-lady avatar, while, in stark contrast, Kunal Kemmu, Sparsh Shrivastava, and Vanshika Dhir appear visibly distressed—hinting that whatever they've gotten themselves into has gone spectacularly off the rails. VIBE centers on two inseparable friends whose ordinary, unassuming lives spiral into an unpredictable, high-energy adventure that pushes their survival instincts and friendship to the limit. Written and directed by Kunal Kemmu, VIBE is produced by Kunal Kemmu and Chirag Nihalani under the banner of Drongo Films and stars Kemmu alongside Preity G Zinta, Sparsh Shrivastava, and debutant Vanshika Dhir in lead roles. With the teaser dropping tomorrow, the film is set to take audiences on a high-energy adventure.



## Glacier Melt Reveals Bodies Of Two Hikers Missing For Decades In Swiss Alps

Geneva: The bodies of two Belgian mountaineers who went missing in the Swiss Alps more than three decades ago have been found, officials said. Police in the southwestern Valais region, which has a database of people listed as missing over the last century, said the retreat of glaciers has led to the emergence of remains of people who went missing decades earlier. Late last month, a hiker discovered human remains that turned up following the melting of the Trift glacier south of the city of Lucerne, prompting a recovery operation, the regional government said Wednesday. DNA tests conducted at a Valais hospital determined that the remains were those of two Belgian hikers, aged 39 and 41 at the time, who went missing near the Weissmies mountain -- dozens of kilometers to the south -- in 1992. Such discoveries are nothing new but have become more frequent as Switzerland's glaciers have melted at an increasing rate. Three years ago, DNA tests confirmed that a body found on a Swiss glacier near the Matterhorn was that of a German mountaineer who disappeared in 1986. Many scientists blame global warming for a recent surge in glacier melt in Switzerland and beyond.



# ఉదయం నిద్ర లేవగానే మీకు బాడీ పెయిన్స్ ఎందుకు వస్తాయో తెలుసా?





చాలా మందికి ఉదయం నిద్రలేచిన తర్వాత శరీరంలో నొప్పులు ఉన్నట్టు అనిపిస్తుంది. కొంతమందికి మెడ నొప్పి ఉంటే.. మరికొందరికి నడుము నొప్పి. ఇంకొందరు కాళ్ల నొప్పులు అని చెబుతుంటారు. మొదట్లో ఈ నొప్పి తక్కువగా ఉంటుంది. కానీ రోజురోజుకూ ఈ నొప్పి భరించలేనిదిగా మారుతుంది. ఈ నొప్పి వెనుక జీవనశైలికి సంబంధించిన అనేక కారణాలు ఉండవచ్చు. అంతేకాకుండా కొన్ని వ్యాధులు ఉన్నా.. ఉదయం నిద్రలేవగానే శరీరంలో నొప్పులు అనిపిస్తాయి. అసలు ఉదయం లేవగానే బాడీ పెయిన్స్ ఎందుకొస్తాయో తెలుసుకుందాం. ఉదయంతో కొత్త రోజు ప్రారంభమవుతుంది. మంచి నిద్ర తర్వాత.. ప్రతి ఒక్కరూ రోజును ఉత్సాహంగా ప్రారంభించాలని కోరుకుంటారు. అయితే, రాత్రి తగినంత నిద్రపోయిన తర్వాత కూడా.. ఉదయం లేచిన వెంటనే బాడీ పెయిన్స్ వస్తున్నాయని కొందరు కంప్లైంట్ చేస్తుంటారు. మీరు మేల్కొన్నప్పుడు కూడా బాడీ పెయిన్స్ వస్తే ఇందుకు అనేక కారణాలు ఉండవచ్చు. ఇంకొందరు ఉదయం నిద్రలేచినప్పుడు కండరాలు బిగుసుకుపోవడంతో బాధపడుతుంటారు. జీవనశైలిలో మార్పులు, చెడు ఆహారపు అలవాట్లు ఇందుకు కారణమని చాలా మంది అనుకోవచ్చు. అయితే, వేరే కారణాలుయన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఉదయం లేచిన వెంటనే బాడీ పెయిన్స్ ఎందుకు వస్తున్నాయో తెలుసుకోవాలి. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

తప్పుగా నిద్రించే భంగిమలు శరీరంలో చాలా నొప్పి, తిమ్మిరిని కలిగిస్తాయి. కడుపుని వెల్లకిలా ఉంచి పడుకోవడం మంచి పద్ధతి కాదు. నిపుణుల ప్రకారం ఇది ఆరోగ్యానికి చెడ్డ భంగిమ. వెన్నెముకకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఈ పొజిషన్‌లో పడుకుంటూ.. రాత్రి నిద్రవేళలో శ్వాస తీసుకోవడానికి తలను ఒక వైపుకు తిప్పితే అనేక ఇబ్బందులు వస్తాయి. రాత్రంతా మీ మెడను వంచి ఉంచడం వల్ల కండరాల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో, మెడ నొప్పి వస్తుంది. శరీరంలో వాపు నొప్పికి కారణమవుతుంది. రోగనిరోధక వ్యవస్థ శోథ కణాలతో పాటు సైటోకిన్‌లను విడుదల చేస్తుంది. ఇవి బ్యాక్టీరియా, ఇతర ఇన్వాసివ్ ఏజెంట్‌లను బంధించడానికి లేదా గాయపడిన కణజాలాన్ని నయం చేయడానికి పనిచేస్తాయి. ఇలా పనిచేసే సమయంలో ప్రతిచర్యను ప్రారంభిస్తాయి. ఇది నొప్పి, వాపు, గాయాలు లేదా ఎరుపును కలిగిస్తుంది. శరీరంలో ఇన్ఫ్లమేషన్ స్థాయిలు పెరగడం మంచిది కాదు. అందుకే ఆరోగ్యకరమైన ఆహారంలో శరీరంలో మంటను తగ్గించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

తక్కువ నాణ్యత గల పరుపు మీద పడుకోవడం కూడా బాడీ పెయిన్స్‌కి ప్రధాన కారణాలలో ఒకటి. పరుపు ఎగుడు దిగుడుగా ఉంటే శరీరంపై ఒత్తిడిని కలిగిస్తుంది. అంతేకాకుండా గుంతలు గుంతలుగా ఉండటం వల్ల నొప్పులు వస్తాయి. నాణ్యత లేని పరుపు వల్ల బాడీ పెయిన్స్ వస్తాయని అనేక నివేదికలు చెబుతున్నాయి. అంతేకాకుండా దుమ్ము పేరుకుపోయిన పరుపుల మీద పడుకోవడం వల్ల అలెర్జీ సమస్యలు వస్తాయి. ఎక్కువ కాలం పరుపు మీద పడుకున్నా ఈ సమస్యలు వస్తాయి. అందుకే పరుపును ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. మీ పరుపు సరిగ్గా లేకపోతే దాన్ని మార్చే టైమ్ ఆసన్నమైందని గుర్తించుకోండి.

ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఎక్కువగా నిద్ర లేవగానే బాడీ పెయిన్స్ సమస్యలతో బాధపడతారు. అదనపు శరీర బరువు వల్ల మీరు ఉదయం నిద్ర లేచినప్పుడు నొప్పులకు కారణమవుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న శరీరం వల్ల వీపు, మెడపై అదనపు ఒత్తిడి కలుగుతుంది. దీనివల్ల నొప్పులు వస్తాయి. బరువు తగ్గడానికి.. సమతుల్య ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. జీవనశైలిలో ఒకేసారి పెద్ద మార్పులు చేయడం కంటే నెమ్మదిగా, స్థిరంగా బరువు తగ్గడం సాధారణంగా ఉత్తమం.

ఉదయం నొప్పితో మేల్కొనడం ఇతర వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు. అవేంటంటే..

వైరల్ ఇన్ఫెక్షన్, ఒత్తిడి, ఆందోళన, రక్తహీనత, విటమిన్ డి లోపం, న్యుమోనియా అలసట, లైమ్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్

నిద్రలేవగానే బాడీ పెయిన్స్ ఉంటే ఏం చేయాలి?

మృదువైన పరుపులు, దిండ్లు మెడ, వెన్నెముకకు మద్దతు ఇవ్వవు. అందుకే వాటిపై పడుకోవడం మానుకోండి. నిద్ర స్థితిని మార్చుకోండి. సరైన భంగిమలో నిద్రపోండి. ఎడమ వైపు పడుకోనేలా ట్రై చేయండి. ఉదయం నిద్ర లేవగానే మంచం మీదే శరీరాన్ని సాగదీసే స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి గోరు వెచ్చని నీరుతో స్నానం చేయండి. విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోండి లేదా కొన్ని నిమిషాలు ఎండలో కూర్చోండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. యోగా, వాకింగ్, ధ్యానం వంటి సులభమైన వ్యాయామాలు భాగం చేసుకోండి.



# పానకంతో వేడికి చెక్ పెట్టొచ్చు

శ్రీరామనవమి రోజు పానకం చేస్తారు కదా... ఎంత రుచిగా ఉంటుందో... కేవలం ఆ పండుగ రోజే కాదు... వేసవిలో తరచూ ఆ పానకాన్ని తాగితే వడదెబ్బ తాకదు. శరీరం వేడిని తగ్గించొచ్చు. పానకం చేయడం రాని వాళ్లు కూడా ఎంతో మంది ఉంటారు. వారి కోసమే ఈ రెసిపీ.

కావాల్సిన పదార్థాలు : బెల్లం తరుగు – అర కప్పు, నల్లమిరియాల పొడి – కొద్దిగా, యాలకుల పొడి – అర టీస్పూన్, నీళ్లు – రెండు కప్పులు, శొంఠి – చిటికెడు, నిమ్మరసం – రెండు టీ స్పూనులు, ఉప్పు – తగినంత, తులసి ఆకులు – కొన్ని .

తయారీ విధానం: ఒక గిన్నెలో నీళ్లు పోసి తరిగిన బెల్లం వేయాలి. బెల్లం బాగా కరిగేవరకు అలా వదిలేయాలి. పూర్తిగా కరిగిపోయాక... నీటిని వడకట్టాలి. వడకట్టిన నీళ్లలో నిమ్మరసం, నల్లమిరియాల పొడి, శొంఠిపొడి, యాలకుల పొడి, ఉప్పు వేసి కలపాలి. తులసి ఆకులు కడిగేసి అందులో వేసి ఫ్రిజ్ లో పెట్టాలి. చల్లగా అయ్యాక రోజులో రెండు మూడు సార్లు తాగితే ఒంటి వేడి తగ్గుతుంది.



# షాంపూ తర్వాత ఇప్పుడుచెప్పే నీటితో జుట్టుని క్లీన్ చేస్తే నేచురల్‌గానే జుట్టు నల్లబడుతుంది



ఇదివరకటి రోజుల్లో ఓ 40 దాటితే కానీ తెల్లజుట్టు కనిపించేది కాదు. కానీ ఇప్పుడలా కాదు 20లోనే తెల్లజుట్టు కనబడుతోంది. దీంతో చిన్న వయసులోనే వయసు పెరిగినట్లుగా చాలా మంది ఫీల్ అవుతారు. కొన్నిసార్లు బయటికి వెళ్లి నలుగురిలో కలవలేరు కూడా. సమస్యకి ఇన్‌స్టంట్‌గా చెక్ పెట్టేందుకు డైలు, హెయిర్ కలర్స్ వాడుతుంటారు. వీటి వల్ల జుట్టు నల్లగా మారినప్పటికీ సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అలా కాకుండా నేచురల్‌గానే సమస్యకి చెక్ పెట్టేందుకు ఏం రాయాలో తెలుసుకోండి. తెల్లజుట్టు వచ్చిందంటే నడివయసు దాటినట్లుగా ఆటోమేటిగ్గా ఫీల్ వస్తుంది. వయసు పెరిగిందనే దానికి ఇదో సూచనగా భావిస్తాం. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో తెల్ల జుట్టు రావడానికి వయసుకి సంబంధం లేదు. ఒత్తిడి పెరిగినా, పోషకాహారం తగ్గినా, నిద్రలేకపోయినా, సరైన కేర్ తీసుకోకపోయినా ఇలా ఎన్ని కారణాలు వీలైతే అన్ని కారణాల వల్ల జుట్టు తెల్లబడుతోంది. వీటన్నింటిని పాటిస్తే తెల్లజుట్టు తగ్గుతుంది. కానీ, దానికి కాస్తా టైమ్ పడుతుంది. అలా కాకుండా కాస్తా త్వరగా రిజల్ట్ కనిపించాలంటే కొన్ని చిట్కాలు ఫాలో అవ్వాల్సిందే. వీటి వల్ల తెల్ల జుట్టు కాస్తా నల్లగా మారి చక్కగా అందంగా కనిపిస్తుంది. పైగా ఇవన్నీ కూడా ఇంట్లోని పదార్థాలతోనే తయారుచేస్తాం. కాబట్టి, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. మరి ఆ చిట్కలు ఏంటో తెలుసుకోండి. హెన్నా కూడా జుట్టుని నేచురల్‌గా నల్లగా చేస్తుంది. దీని వల్ల జుట్టు నల్లగా మారుతుంది. హెన్నాపౌడర్ జుట్టుని నల్లగా చేయడమే కాకుండా కండీషనింగ్ కూడా చేస్తుంది. ఇందులోని డైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి జుట్టుని నల్లగా చేస్తాయి. దీనికోసం హెన్నా పౌడర్‌ని నీటి లేదా డికాషన్, కాఫీతో కలపాలి. దీనిని పేస్టులా చేయాలి. దీనిని తలకి రాసి కొన్ని గంటల పాటు ఉంచి తర్వాత నీటతో క్లీన్ చేయాలి. ఇండిగో రాయడం వల్ల జుట్టు నల్లగా మారుతుంది. హెన్నా పౌడర్ రాసిన తర్వాత ఇండిగో పౌడర్ రాయడం వల్ల ఎర్రగా మారిన జుట్టు నల్లగా మారుతుంది. దీని వల్ల జుట్టు నల్లగా మారుతుంది. దీనికోసం ఇండిగో పౌడర్‌లో నీటితో కలిపి పేస్టులా చేయాలి. దీనిని జుట్టుకి అప్లై చేయాలి. ఒకటి రెండు గంటలపాటు ఉంచాలి. తర్వాత జుట్టుని క్లీన్ చేయాలి. వాల్‌నట్ షెల్స్ కూడా జుట్టుని నల్లగా మార్చడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని గుణాలు కెమికల్స్ లేకుండానే జుట్టుని నల్లగా మారుస్తుంది. వాల్‌నట్స్ షెల్స్‌ని క్రష్ చేయాలి.వీటిని నీటిలో వేసి ఉడికించాలి. అరగంటైనా ఉడికించాలి. తర్వాత నీటిని వడకట్టాలి. దీనిని చల్లారనివ్వండి. షాంపూ తర్వాత ఈ నీటితో జుట్టుని క్లీన్ చేయండి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే జుట్టు నల్లగా మారుతుంది. ఉసిరిలో విటమిన్ సి, ట్యానిన్స్ ఉంటాయి. ఇవి జుట్టుని నేచురల్‌గానే నల్లగా చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ హెయిర్ ఫోలికల్స్‌ని బలంగా చేసి ఫ్రీ రాడికల్స్ నుంచి జుట్టుని కాపాడతాయి. దీని వల్ల జుట్టు తెల్లబడడం తగ్గుతుంది. దీనికోసం ఉసిరిపొడిని గోరువెచ్చని నీటితో కలిపి మెత్తని పేస్టులా చేయాలి. దీనిని స్కాల్ప్‌కి రాయాలి. జుట్టు మొత్తాన్ని కవర్ చేసి 45 నిమిషాల నుంచి 60 నిమిషాల వరకూ అలానే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

# జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ సమస్యల్ని తగ్గించే అల్లం మిఠాయి చిట్కా



సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరంతో చాలా మంది బాధపడుతున్నారు. వర్షాకాలంలో తేమ వాతావరణం కారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు అల్లం క్యాండీ మంచి ఆప్షన్ అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ఎక్కువైపోయాయి. చాలా మంది దగ్గు, జలుబు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. వాతావరణంలో తేమ ఉన్నప్పుడల్లా, సీజనల్ జ్వరం లేదా వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతాయి. వర్షాకాలంలో తేమ వాతావరణం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇన్ఫెక్షన్ కేసులు వేగంగా వ్యాపిస్తున్నాయి. చాలా మంది జలుబు, దగ్గు వంటి సమస్యలకు ఇంటి నివారణలు ఉపయోగిస్తారు. అలాంటి ఇంటి చిట్కాల్లో అల్లం ఒకటి. అల్లం రసాన్ని తీసుకుంటే జలుబు, దగ్గు సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. కానీ అల్లం రుచి చాలా మందికి నచ్చదు. ఇలాంటి వారికి అల్లం మిఠాయి చిట్కా బాగా పనిచేస్తుంది. ఇది తినడానికి రుచిగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం క్యాండీ రెసిపీని హెబ్బర్స్ కిచెన్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో షేర్ చేశారు. ఇంట్లోనే అల్లం మిఠాయి ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.

అల్లం మిఠాయికి కావాల్సిన పదార్థాలు

అల్లం – 200 గ్రాములు, బెల్లం – 300 గ్రాములు, పసుపు – చిటికెడు

ఉప్పు – రుచికి తగినంత, పూత కోసం – కాస్తా కొబ్బరి చక్కెర పొడి

తయారీ విధానం

అల్లం క్యాండీ కోసం ముందుగా అల్లం తొక్క తీసి బాగా కడగండి. ఆ తర్వాత అల్లాన్ని తురుముకోవాలి. అల్లం అంతా తురిమిన తర్వాత.. దానికి బెల్లం యాడ్ చేయండి. ఇప్పుడు అల్లం, బెల్లాన్ని కలిపి మిక్సీలో రుబ్బుకోవాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని ఉడికించాలి. ఇందుకోసం ఒక పాన్ తీసుకుని గ్యాస్ మీద ఉంచండి. పాన్ వేడిగా ఉన్నప్పుడు ఈ మిశ్రమాన్ని జోడించండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని బాగా కలుపుతూ రెండు నుంచి మూడు నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత కొంచెం ఉప్పు, పసుపు వేసి 3-4 నిమిషాలు ఉడికించాలి. మిశ్రమాన్ని బాగా కలపండి. అది చేతికి అంటుకుంటే మిశ్రమం ఉడికిందని అర్థం ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులోకి తీసుకోండి. ఆ తర్వాత చల్లారనివ్వండి. చల్లారని తర్వాత మీకు నచ్చిన ఆకారంలో చిన్న చిన్న క్యాండీలు చేసుకోవచ్చు. మీరు కావాలనుంటే పై కోటింగ్ కోసం కొబ్బరి పొడి, చక్కర కలిపి వాడుకోవచ్చు. ఈ రెండింటిని కలిపి.. క్యాండీపై పూత అప్లై చేసుకోవచ్చు. చివరగా గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి.

అల్లం క్యాండీతో చేసే మేలు : అల్లం యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల బారి నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఈ క్యాండీని రోజూ తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు సమస్యలు నయం అవుతాయి. వర్షాకాలంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. అయితే, అల్లం, బెల్లం కలిపిన క్యాండీ తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పవర్ మెరుగుపడుతుంది. దీంతో, వ్యాధుల్ని తట్టుకునే శక్తి వస్తుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది : వర్షాకాలంలో జీర్ణ సమస్యలు తరచుగా ఇబ్బంది పెడతాయి. అలాంటి పరిస్థితుల్లో అల్లం క్యాండీ మేలు చేస్తుంది. అల్లం క్యాండీ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ప్రతి రోజూ మీ ఆహారంలో దీనిని తీసుకోవడం వల్ల అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. అంతేకాకుండా జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది మంచి ఆప్షన్ అంటున్నారు నిపుణులు.

ఇతర ప్రయోజనాలు : డయాబెటిస్ రోగులకు కూడా అల్లం క్యాండీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లంలో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. డయాబెటిస్‌కు సంబంధించిన ఇతర సమస్యల్ని నిర్వహించడంలో మేలు చేస్తుంది.

అల్లంలో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఆర్థరైటిస్ నొప్పి, వాపు నుంచి ఉపశమనం కలిగించడంలో సాయపుడుతుంది. ఇది కండరాల నొప్పి నుంచి రిలీఫ్ కూడా అందిస్తుంది. వాత, కఫ దోషాల వల్ల తలెత్తే సమస్యల్ని తొలగించడంలో అల్లం ప్రభావవంతంగా ఉంటుంది. చివరగా అల్లం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడేవారు నిపుణుడ్ని సంప్రదించి తీసుకోవడం మంచిది.

